




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 297 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 3 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 297 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 3 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

- కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన
- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు
- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు
- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశం లోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమై న హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని

వివరాలు 2లో..

## బానిసగాబతకడం కన్నా జైలులోని చీకటి గదే మేలు



- పాక్ పాలకులపై మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బానిసత్వం కంటే జైల్లో ఉండటానికే ఇష్టపడతానని వ్యాఖ్య
- జులై 6 నుంచి నిరసనలు చేపట్టాలని మద్దతుదారులకు పిలుపు
- 26వ రాజ్యాంగ సవరణ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిందని ఆరోపణ
- ఆర్మీ చీఫ్, న్యాయవ్యవస్థ పైనా తీవ్ర విమర్శలు చేసిన ఇమ్రాన్

వివరాలు 2లో..

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం

- లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్
- రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస
- కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు.

వివరాలు 2లో..

## చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి.. ఇదే రేవంత్ రెడ్డి పని

- కేసీఆర్ ను తిట్టడమే రేవంత్ లక్ష్యమన్న గంగుల
- బనకచర్లపై పాత పాటే పాడారని ఎద్దేవా
- కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ప్రశ్న



**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన పవర్ పా యింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఒక ప్రహసనమని, అందులో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేవలం

వివరాలు 2లో..

## జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బైరెడ్డి శబరి



- చిల్లర రాజకీయాలతో పాదయాత్ర చేస్తే జనం చెప్పులతో కొడతారన్న శబరి
- వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు
- కదిరిలో సీబీఐ దాడులపై వైసీపీ సమాధానం చెప్పాలన్న ఎమ్మెల్యే కందికుంట

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ తీర్పు
- గతేడాది దేశం విడిచి వెళ్లిన తర్వాత హసీనాకు ఇదే తొలి శిక్ష
- మానవ హననం కేసులోనూ తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న హసీనా

**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆమెను దోషిగా తేల్చిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసీటీ), బుధవారం ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దాదాపు ఏడాది క్రితం దేశంలో తీవ్ర నిరసనల మధ్య ఆమె ప్రభుత్వం కూలిపోయి, దేశం విడిచి వెళ్లిన తర్వాత ఒక కేసులో ఆమెకు శిక్ష పడటం ఇదే మొదటిసారి.ఢాకా ట్రిబ్యూన్ పత్రిక కథనం ప్రకారం, జస్టిస్ ఎండీ గోలాం మొర్తజా మొజుందర్

వివరాలు 2లో..



## హిమాచల్‌లో జల విలయం.. 51 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ!

- హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు, వరదలు
- జూన్ 20 నుంచి ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయిన 51 మంది
- వరద సంబంధిత ఘటనల్లో మరో 22 మంది గల్లంతు
- ఉగ్రరూపం దాల్చిన బియాస్ నది, పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్
- మండీ జిల్లాలోనే అత్యధికంగా 10 మంది మృతి



**పెన్ పవర్ డెస్క్:**హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలతో అతలాకుతలమవుతోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వానలకు జనజీవనం స్తంభించిపోయింది. ప్రకృతి సృష్టిస్తున్న ఈ బీభత్సానికి ఇప్పటివరకు 51 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 22 మంది గల్లంతయ్యారని అధికారులు అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో భారత వాతావరణ శాఖ (%×వీణ%) రెడ్ అలర్ట్ జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ లో అంతర్గత పోరు ఉంది

- హరీశ్ రావును ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ పై పయ్యావుల కేశవ్ విమర్శలు
- ఉనికి కోసం హరీశ్ రావు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని వ్యాఖ్య
- అనవసర వివాదాలు సృష్టించవద్దని హితవు



**పెన్ పవర్ డెస్క్:**బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని బీఆర్ఎస్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే తెరపైకి తెచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ లో నెలకొన్న అంతర్గత పోరులో భాగంగానే కొందరు నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఈ వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల

వివరాలు 2లో..

## విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా?

- వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దంటూ ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక
- విదేశీ వైద్య విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయించడం దారుణమని ఆగ్రహం
- పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపణ
- ప్రైవేట్ కాలేజీలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వ కుట్ర అని వివరణ
- తాము తెచ్చిన మెడికల్ కాలేజీలను టీడీపీ అడ్డుకుంటోందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విదేశాల్లో వైద్య విద్యను పూర్తిచేసిన విద్యార్థుల పట్ల దారుణంగా వ్యవహరిస్తోందని, వారిపై పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆయన

వివరాలు 2లో..

## ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- సర్వీస్ ఉండగానే ఐపీఎస్‌కు గుడ్ బై చెప్పిన సిద్ధార్థ్ కౌశల్
- డీజీపీకి రాజీనామా లేఖ పంపిన ఐపీఎస్ అధికారి
- వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేశానని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన సర్వీసుకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అందించిన సేవలకు ఆయన ముగింపు పలికారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని, ఎలాంటి ఒత్తిళ్లు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.చాలాకాలంగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని

వివరాలు 2లో..

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం



**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్‌గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా

వివరాలు 2లో..

- తీవ్ర నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను దేశం నుంచి బహిష్కరించాలని ట్రంప్ ప్రతిపాదన
- ఫ్లోరిడాలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో సంచలన వ్యాఖ్యలు
- దేశంలో పుట్టినవారికైనా, పౌరసత్వం పొందినవారికైనా ఇది వర్తిస్తుందని వ్యాఖ్య
- దీనిపై చట్టపరమైన స్పష్టత లేదని స్వయంగా అంగీకారం
- ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని న్యాయ నిపుణుల హెచ్చరిక
- కొన్ని నేరాలకు పాల్పడిన సహజ పౌరుల పౌరసత్వం రద్దుకు ఇప్పటికే చర్యలు

## ఎడిటర్ వ్యూ

# నిర్ణయం ఆలస్యమా? '

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే పార్టీ కేంద్ర నాయకత్వం మాత్రం ఇంకా రాజీనామాను ఆమోదించలేదు. రాజీనామా విషయంలోనిర్ణయం తీసుకునేందుకు మరికొంత సమయం తీసుకునే అవకాశముందని తెలిసింది. దీంతో పాటు రాజాసింగ్ ను ఖచ్చితంగా పార్టీ కేంద్ర నాయకత్వం వదులుకోదన్న వాదన కూడా వినపడుతుంది. కరడు గట్టిన హిందుత్వవాదిగా తెలంగాణలో అందరూ ఓడిపోయినా ఒకే ఒక్కడు బీజేపీ నుంచి గెలిచి చరిత్ర సృష్టించార. మూడు సార్ల నుంచి గెలిచిన రాజాసింగ్ ను పార్టీ అంత సులువుగా వదులుకోదన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. రాజాసింగ్ పై గతంలో సస్పెన్షన్ విధించినా తర్వాత ఎత్తివేసి పార్టీలోకి తీసుకున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు.

**ఆవేశంతో రాజీనామా చేశారని..**

పార్టీ అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వేయనివ్వలేదని ఆయన తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు. అయితే రాష్ట్ర నాయకత్వం మాత్రం రాజాసింగ్ రాజీనామా లేఖను పార్టీ జాతీయ నాయకత్వానికి పంపింది. గోషామహల్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ తనకు పార్టీలో ప్రాధాన్యత లభించడం లేదని భావిస్తున్నారు. అందుకే ఆయన ఫ్రస్టేషన్ కు గురయి ఆవేశంగా రాజీనామా లేఖను సమర్పించి ఉండవచ్చని అంటున్నారు. కొంత సమయం ఇస్తే ఆయన కూడా సర్దుకుపోతారని భావించి నిర్ణయంలో కొంత సమయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

**ఖచ్చితంగా గెలిచే సీటును...**

ఖచ్చితంగా బీజేపీ ఖాతాలో పడే సీటు గోషామహల్. అక్కడ నుంచి గెలిచిన రాజాసింగ్ ను దూరం చేసుకుంటే మంచిది కాదని కేంద్ర నాయకత్వం కూడా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇటు రాజాసింగ్ కూడా రాజీనామా చేసిన రోజు కంటే తర్వాత కొంత దిగి వచ్చినట్లే కనపడుతుంది. పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయం మేరకు నడచుకుంటానని ఆయన చెబుతున్నారు. పార్టీ జాతీయ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తనకు పరవాలేదని, తాను రాష్ట్రంలో ఏ పార్టీలోకి వెళ్లనని, తనకు బీఆర్ఎస్, కాంగ్రెస్ సిద్ధాంతాలు పడవని చెబుతున్నారు. మహారాష్ట్ర రాజకీయాలకు వెళ్లిపోతానని అంటున్నారు. అక్కడ శివసేనలో చేరే అవకాశాలున్నాయని అంటున్నా రాజాసింగ్ పై చర్యలు ఉండబోవన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

## బీఆర్ఎస్ లో అంతర్గత పోరు ఉంది

- మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేస్తున్న విమర్శల వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని పయ్యావుల అన్నారు. "బీఆర్ఎస్ లో అంతర్గత సమస్యలు నడుస్తున్నాయి. అందులో భాగంగానే హరీశ్ రావు తన ఉనికిని చాటుకోవడానికి బనకచర్ల అంశాన్ని వాడుకుంటున్నారు. ఇది పూర్తిగా ఆయన సృష్టిస్తున్న రాజకీయ డ్రామా. మిగతా నేతలు కూడా ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు" అని పయ్యావుల వివరించారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్కడా స్పందించకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, ఇది వారి అంతర్గత గొడవేనని స్పష్టం చేశారు.

బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నష్టమూ వాటిల్లదని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. "కిందకు వృథాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటున్నాం. దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఏమాత్రం ఇబ్బంది ఉండదు. ఈ విషయం తెలిసి కూడా కేవలం రాజకీయ ఉద్దేశాలతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు.గతంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కూడా పయ్యావుల ఈ సందర్భంగా గుర్తుచేశారు. "రాయలసీమకు గోదావరి జలాలు రావాలని గతంలో కేసీఆర్ స్వయంగా చెప్పలేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు ఆయన పార్టీ నేతలే అందుకు విరుద్ధంగా మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పయ్యావుల విమర్శించారు. అనవసర వివాదాలు సృష్టించి రెండు రాష్ట్రాల మధ్య అపోహలు పెంచవద్దని ఆయన హితవు పలికారు.

## ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- మొదటి పేజీ తరువాయి

సిద్ధార్థ్ కౌశల్ తన ప్రకటనలో తెలిపారు. తన భవిష్యత్ జీవిత లక్ష్యాలకు, కుటుంబ సభ్యుల ఆకాంక్షలకు అనుగుణంగానే సర్వీసు నుంచి వైదొలగుతున్నట్లు వివరించారు. కొన్ని మీడియా మాధ్యమాల్లో వస్తున్నట్లుగా వేధింపులు లేదా బాహ్య ఒత్తిళ్ల కారణంగా తాను రాజీనామా చేశానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి. నా నిర్ణయం పూర్తిగా స్వతంత్రమైనది, వ్యక్తిగతమైనది, స్వచ్ఛందమైనది" అని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని కౌశల్ పేర్కొన్నారు. "ఐపీఎస్ అధికారిగా పనిచేయడం నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన, విలువైన ప్రయాణం. నేను ఈ రాష్ట్రాన్ని ఎప్పుడూ నా సొంతిల్లుగానే భావించాను. ఇక్కడి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానంలో ఉంటారు" అని ఆయన అన్నారు. తన వృత్తి జీవితంలో తనకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీనియర్ అధికారులకు, సహోద్యోగులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ మద్దతు, విశ్వాసమే నన్ను ఒక అధికారిగా, వ్యక్తిగా తీర్చిదిద్దాయి" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కొత్త మార్గాల్లో సమాజానికి సేవ చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిద్ధార్థ్ కౌశల్, గతంలో కృష్ణా, ప్రకాశం, వైస్సార్ కడప జిల్లాల ఎస్పీగా, రాష్ట్ర లా అండ్ ఆర్డర్ ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తన అధికారిక ప్రకటనలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఏమీ ప్రస్తావించనప్పటికీ, ఢిల్లీ కేంద్రంగా ఒక కార్పొరేట్ సంస్థలో చేరవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

# బానిసగాబతకడం కన్నా జైలులోని చీకటి గదే మేలు

పాకిస్థాన్ పాలకులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, వారి బానిసత్వంలో మగ్గిపోవడం కంటే జైలులోని చీకటి గదిలో జీవించడానికే తాను ఇష్టపడతానని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న ఆయన, ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్ట సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నిరంకుశ పాలకులపై దేశవ్యాప్తంగా పోరాటం చేయాలని తన పార్టీ కార్యకర్తలకు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఓ సందేశాన్ని విడుదల చేశారు. పాకిస్థాన్ ప్రభుత్వం ఇటీవల చేసిన 26వ రాజ్యాంగ సవరణ ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీసిందని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, చట్టబద్ధమైన పాలన, నైతిక విలువలు, మీడియా స్వేచ్ఛ అనేవి నాలుగు ముఖ్యమైన స్తంభాలు. కానీ తాజా సవరణ వీటన్నింటినీ నాశనం చేసింది. ఈ నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా జులై 6వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా పోరాడాలని పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తన సందేశాలు ప్రజలకు చేరకుండా అన్ని విధాలుగా అడ్డుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై కూడా ఇమ్రాన్ ఖాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒక నియంత అధికారంలోకి వస్తే ఓట్లతో పని ఉండదు. తన ఇష్టానుసారం ప్రయోగాలు చేస్తూ పాలన సాగిస్తాడు" అని పరోక్షంగా విమర్శించారు. దేశ న్యాయవ్యవస్థపైనా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానాల్లో 'ఎంపిక చేసిన' న్యాయమూర్తులే ఉన్నారని, స్వతంత్రంగా వ్యవహరించే వారికి శక్తి లేకుండా పోయిందని అన్నారు. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ కనుమరుగైందని, నిజాయతీగా పనిచేసే జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

- మొదటి పేజీ తరువాయి

సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు.

'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం

- మొదటి పేజీ తరువాయి

పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు.అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు.

మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు.

వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

## జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బైరెడ్డి శబరి

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్.. వైసీపీ విధానాలపై, జగన్‌పై వేర్వేరు కార్యక్రమాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. "గడిచిన ఐదేళ్లలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. అది చేయకుండా చిల్లర రాజకీయాలతో పాదయాత్ర అంటూ వస్తే ప్రజలే చెప్పులతో కొడతారు" అని జగన్‌ను ఉద్దేశించి తీవ్రంగా హెచ్చరించారు.

జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని, తమ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేసి చూపించిందని శబరి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ కూడా పాల్గొన్నారు.మరోవైపు, శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూడా వైసీపీపై విమర్శలు చేశారు. స్థానికంగా జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కదిరిలో వైసీపీ నేతలపై జరుగుతున్న సీబీఐ దాడుల గురించి ప్రస్తావించారు. "దేశవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు చేస్తుంటే, అందులో కదిరి వైసీపీ నేతలు ఉండటం సిగ్గుచేటు" అని ఆయన ఎద్దేవా చేశారు.

## విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

స్పంది స్తూ, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇది దౌర్భాగ్యపు ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

**పీఆర్ నంబర్ల జారీలో ఎందుకింత జాప్యం?**

విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థులు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ (ఎఫ్ఎంజీ) పరీక్షల్లో ఉత్తీర్ణులై, రాష్ట్రంలోనే ఇంటర్న్‌షిప్ కూడా పూర్తిచేశారని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ, వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు వేధిస్తోందని నిలదీశారు. ఇది కేవలం ఒక లాంఛనమే అయినా, దాన్ని కూడా పూర్తిచేయకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు విద్యార్థులపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**ప్రైవేట్ కాలేజీల కోసమే కుట్ర అని ఆరోపణ**

గత ఏడాది కాలంగా ప్రభుత్వం ఈ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతోందని జగన్ ఆరోపించారు. ఇంటర్న్‌షిప్ పేరుతో వారిచేత వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేందుకే ఉద్దేశపూర్వకంగా పీఆర్ నంబర్లు ఇవ్వడంలేదని విమర్శించారు. తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి పిల్లలను డాక్టర్లుగా చూడాలని విదేశాలకు పంపిస్తే, ప్రభుత్వం వారిని అంటరానివారిగా చూస్తూ కెరీర్‌ను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులను నిరుత్సాహపరిచే కుట్రలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

**మెడికల్ కాలేజీల అంశంపైనా విమర్శలు**

రాష్ట్ర విద్యార్థులు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా, తమ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని జగన్ తెలిపారు. వాటి ద్వారా 2,550 సీట్లు అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను ప్రారంభించి, ఐదు కాలేజీలను కూడా మొదలుపెట్టామని గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలు పూర్తిచేసే దశలో ఉండగా, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు. దేశ చరిత్రలోనే... కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సీట్లను వద్దని చెప్పిన ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని, పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన సీట్లను కూడా వద్దంటూ ఎన్ఎంసీకి లేఖ రాశారని విమర్శించారు. అవినీతి, స్కామ్‌ల కోసం ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

**తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్**

కష్టపడి చదివి వచ్చిన విద్యార్థులను అడిగినందుకు పోలీస్ స్టేషన్లలో పెట్టించడం దారుణమని జగన్ అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ప్రభుత్వానికి ఇంత పగ ఎందుకని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్లు ఇచ్చి, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లను తక్షణమే జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

నేతృత్వంలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్-1కు చెందిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో సంబంధం ఉన్న గైబంధా ప్రాంతానికి చెందిన షకీల్ ఆకంద్ బుల్బుల్‌కు కూడా రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు ట్రైబ్యునల్ స్పష్టం చేసింది.షేక్ హసీనా ప్రస్తుతం కేవలం కోర్టు ధిక్కరణ కేసులోనే కాకుండా, అంతకంటే తీవ్రమైన ఆరోపణలను కూడా ఎదుర్కొంటున్నారు. గత ఏడాది తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన భారీ నిరసనల సమయంలో అమానవీయ రీతిలో నేరాలకు పాల్పడ్డారంటూ ఆమెపై అధికారికంగా అభియోగాలు నమోదయ్యాయి. నిరసనకారులపై షేక్ హసీనా 'పద్ధతి ప్రకారం దాడులు' చేయించారని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తాజుల్ ఇస్లాం ఆరోపించారు.ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదిక ప్రకారం, 2024 జూలై 15 నుంచి ఆగస్టు 15 మధ్య జరిగిన ఆ హింసాత్మక ఘటనల్లో సుమారు 1,400 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. అయితే, తనపై మోపిన అన్ని ఆరోపణలను షేక్ హసీనా మొదటి నుంచి ఖండిస్తూ వస్తున్నారు. ఈ ఆరోపణలపై వాదనలు వినిపిస్తామని ఆమె తరఫు న్యాయవాది అమీర్ హుస్సేన్ మీడియాకు తెలిపారు.

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

## చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి.. ఇదే రేవంత్ రెడ్డి పని

- మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్‌ను నిందించడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాపాడటమే రేవంత్ పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందని ఆశిస్తే, అందుకు భిన్నంగా పాత పాటనే పాడారని గంగుల ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టి, ప్రభుత్వాన్ని నిద్రలేపారని అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం లేఖ రాయడంతోనే సరిపెట్టారని, సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. "ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదు. ఎంతసేపూ రోజా రొయ్యల పులుసు గురించి మాట్లాడటం తప్ప రేవంత్, ఉత్తమ్‌లకు విషయంపై పట్టు లేదు" అని గంగుల వ్యాఖ్యానించారు. కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరచాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, "వచ్చే సోమవారమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. మా తరఫున హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి లేదా మరెవరైనా ప్రజెంటేషన్ ఇవ్వాలి" అని సవాల్ విసిరారు. బనకచర్లకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు నిరాకరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమని, ప్రాజెక్టు పూర్తిగా ఆగిపోయే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టాలని రేవంత్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవని పేర్కొన్నారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, రేవంత్ రెడ్డికి బనకచర్ల ప్రాజెక్టు కన్నా కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకోవడమే ముఖ్యమైందని అన్నారు. గోదావరి ట్రిబ్యునల్ ద్వారా ఏపీకి అదనపు నీటి కేటాయింపులు సాధించుకునేందుకే చంద్రబాబు బనకచర్ల పథకానికి రూపకల్పన చేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లడం లేదని ఆయన నిలదీశారు. ఈ సమావేశంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ తదితరులు పాల్గొన్నారు.

## హిమాచల్‌లో జల విలయం.. 51 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ!

- మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సెంటర్ ఈ విపత్తుపై ఒక నివేదికను విడుదల చేసింది. జూన్ 20 నుంచి జూలై 2వ తేదీ వరకు జరిగిన నష్టాన్ని ఈ నివేదికలో పొందుపరిచింది. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్ష సంబంధిత ప్రమాదాల కారణంగా రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఈ మరణాలు సంభవించాయని తెలిపింది. ఈ ఘటనల్లో సుమారు 103 మంది గాయపడినట్లు నివేదిక వెల్లడించింది. అత్యధికంగా మండీ జిల్లాలో 10 మంది చనిపోయారని తెలిపింది.

భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా మండీ జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చండీగఢ్-మనాలీ జాతీయ రహదారిపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ముందుజాగ్రత్త చర్యగా మండీ, సిర్మౌర్ జిల్లాల్లో సుమారు 250కి పైగా రహదారులను అధికారులు మూసివేశారు. పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వరదల కారణంగా 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 మంచినీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయని, దీంతో విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేశాయి.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పీఎం సూర్యఘర్, గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి..




జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, జూలై 2 :** పీఎం సూర్యఘర్, పీఎం జన్ మన్ గృహాలు, ఇతర గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వారంలోగా ప్రగతి కనబరచకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాబడబోమని హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం సూర్యఘర్, గృహ నిర్మాణాలపై జిల్లా, మండల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులందరూ సమన్వయంతో ప్రతి వారం లక్ష్యాలను నిర్దేశించుకొని యూనిట్లను స్థాపించాలన్నారు. జూలై 2 నాటికి 300కి పైగా సూర్యఘర్ యూనిట్లు స్థాపితం కావాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. యూనిట్ల స్థాపనలో సమస్యలు తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకోవాలని స్పష్టం చేసారు. జిల్లాలో సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటుచేసుకునేందుకు వీలుందని, ప్రభుత్వం కూడా సబ్సిడిని అందజేస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ఇంటి యజమానులకు అవగాహన కల్పించి, వీలైనన్ని యూనిట్లు ఏర్పాటయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వచ్చే వారానికి ప్రగతిని కనబరచాలని, ప్రతి రోజు సాధించిన యూనిట్ల వివరాలను తమకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని కలెక్టర్ వివరించారు. అనంతరం పీఎం జన్ మన్ గృహాలు, ఇతర గృహ నిర్మాణాలపై సమీక్షించిన కలెక్టర్ పీఎం జన్ మన్ కింద అదనపు నిధులను కూడా లబ్దిదారులకు మంజూరుచేయడం చేయడం జరిగిందని, అయినప్పటికీ గృహ నిర్మాణాల్లో ప్రగతి కనబరచకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని అన్నారు. ఇకపై నిర్మాణాల్లో జాప్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లను, మండల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారానికి గృహ నిర్మాణాల్లో పురోగతి ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధా రాణి, ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు డా. పి.ధర్మచంద్రారెడ్డి, ఎల్.డి.ఎం ఎన్. విజయ్ స్వరూప్, ఇతర అధికారులు, మండల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళ పాలెం పాఠశాల సమస్యపై అధికారుల స్పందన

## మంగళపాలెం గ్రామాన్ని సందర్శించిన జీకే విధి ఎటిడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి

### పెన్ పవర్ పత్రిక వార్తకు స్పందన




పెన్ పవర్
శిథిల భవనంలో విద్య,షెడ్‌లో భయం-
మంగళపాలెం పాఠశాలలో విద్యార్థుల దురదృష్టం
epaperpenpower.in
01 Jul 2025 - Page 1



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయితీ లోని మంగళపాలెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల – టీడబ్ల్యూస్(ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్) సమస్యపై వెలుగులోకి వచ్చిన వార్తపై అధికారులు వెంటనే స్పందించారు. పెన్ పవర్ పత్రికలో ప్రచురించిన వార్తా కథనానికి గాను పాఠశాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జీకే విధి మండలం ఎటిడబ్ల్యూఓ బి. జయ నాగలక్ష్మి,రింతాడా స్కూల్ కాంప్లెక్స్ డీడీఓ కె. సుమిత్ర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా వారు పాఠశాలకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా పాఠశాల నిర్వహణ కోసం స్థానిక అంగన్వాడీ కేంద్రం వాడుకోవాలని నిర్ణయించబడి, తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపారు. పిల్లలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. గిరి బాబు, స్కూల్ చైర్మన్ గడుతూరి సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో చదువుల పరిరక్షణ కోసం అధికారులు ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# బాబోయ్ బాంబులు.

కొట్నపల్లి క్వారీ బాంబు పెళ్ళులు ఇంకా ఆగవా...?



**హుకుంపేట పెన్ పవర్ జూలై2.** హుకుంపేట మండలం కొట్నపల్లి నల్ల రాయి క్వారీ లో బాంబు పేలుళ్లు ఆగడం లేదు, ఆదివాసీ గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా చోట్ల క్వారీలు ఉన్నపటికీ చుట్టూ పక్క గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్వారీలు నడుపుతున్నారు. కొట్నపల్లి నల్ల రాయి క్వారీ మాత్రం నిబంధనలు పాటించకుండా పేలుళ్లు జరుపుతున్నారు. దీనివల్ల ఇళ్లు, పంటలకు నష్టం వాటిల్లుతోంది, గాలి కాలుష్యమవుతోంది, గిరిజన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

క్వారీలలో పేలుళ్లకు సంబంధించిన నిబంధనలను క్వారీ యజమానులు పాటించడం లేదు. అనుమతి లేకుండానే ఇంత భారీ పేలుడు పదార్థాలను ఉపయోగిస్తున్నారు.

క్వారీ పేలుళ్ల కారణంగా ఇళ్లు దెబ్బతింటున్నాయి, పంటలు నాశనమవుతున్నాయి, ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతోంది, ముఖ్యంగా పిల్లల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పేలుళ్ల వల్ల వచ్చే ధూళి, శబ్దాలు గాలిని కలుషితం చేస్తున్నాయి, ఇది ప్రజల ఆరోగ్యానికి హానికరం,గ్రామస్తులు క్వారీ పేలుళ్లకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా క్వారీయింగ్ చేస్తున్నారు, దీనివల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజన ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే క్వారీ యజమానులకు మద్దదు గా ఉన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ అనుమతిలేని గుత్తేదారుడి నిర్మాణం.





పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం. రెవెన్యూ శాఖ అండదండలు.

**అరకులో పెన్ పవర్ 2 :**మండలం కేంద్రంలో ప్రముఖ నిర్మాణ గుత్తేదారుడికి ప్రభుత్వ అనుమతులు అక్కర్లేదానీ..?.. దర్జాగా ప్రభుత్వ అనుమతులు లేని బినామీ నిర్మాణం చేపడుతున్న అధికారులు మాత్రం మౌనంగా ఉంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారుల ప్రోత్సహం.గ్రామ రెవెన్యూ అధికారి అండదండలతో

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రం పెదలబుడు గ్రామపంచాయతీ ఏరియా ఆసుపత్రి రహదారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటు ఎదురుగా గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా దర్జాగా అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గుత్తేదారుడికి అడిగేవారులేరని ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ అనుమతులు లేని నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ గుత్తేదారుడికి అరకులోయ ఒక గృహనిర్మాణం,రవ్వలగూడలో అల్లూరి హోటల్, కొత్తవలసలో వాణిజ్య సముదాయాలు,కురిడి గ్రామంలో స్తిరనివాసము నిర్మించుకున్నారు. ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండానే సంబంధించిన అధికారులకు మభ్యపెట్టి,మచ్చిక చేసుకొని అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటు ఎదురుగా నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని. ప్రభుత్వ అనుమతి లేని గృహ నిర్మాణాన్ని పనులు నిలుపుదల చెయ్యని స్థానిక గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

వివరణ. పంచాయతీ అధికారులకు చరవాణిలో వివరణ కోరగా స్పందించలేదు. రెవెన్యూ శాఖ అధికారులకు వివరణ కోరగా అనుమతులు మంజూరు చేయలేదని వారు స్పష్టం చేశారు.

# రాయితీ పై పశువుల దాణా పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జులై 02. పెన్ పవర్.**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం నాడు రాయితీపై పశువుల దాణా పంపిణీ ప్రారంభించారు. పశువుల ఆరోగ్యం, ఉత్పత్తులు కాపాడడానికి పాడి రైతులకు సబ్సిడీపై నాణ్యమైన దాణా సరఫరా చేస్తున్నామని తెలిపారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి అభివృద్ధికి కృషి చేస్తూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, పోలూరు శ్రీనివాసరావు, పశువైద్యాధికారి లక్ష్మణరావు, పశుసంవర్ధక శాఖ, సచివాలయ, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం






● గ్రామాల అభివృద్ధే మా ధ్యేయం:- హెూం మంత్రి అనిత.

**పాయకరావుపేట, పెన్ పవర్ జులై 3:–**హెూం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట మండలం సీతారాంపురం గ్రామంలో పర్యటించారు. ఈ మేరకు టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉరుకుట్ల రమణ మరియు జనసేన పార్టీ సర్పంచ్ పక్కుర్తి కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, అనంతరం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, ఎన్డీయే ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మంత్రిని గ్రామంలో మహిళలు హారతులతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

నాబార్డు నిధులతో రూ.60 లక్షల విలువైన తారు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. దివిస్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అలాగే ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో రూ.10 లక్షలతో నిర్మించిన సి.సి. కల్వర్ట్ ను హెూం మంత్రి ప్రారంభించారు. ముఖా–ముఖీ కార్యక్రమంలో పాల్గొన్న హెూం మంత్రి గ్రామస్థులతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరుగుతోందన్నారు. ఏడాది పాలనలోనే గ్రామాల్లోకి ధైర్యంగా వస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో సీతారాంపురం అభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. కనీసం కల్వర్టు కూడా నిర్మించలేదన్నారు. మా ఎన్డీయే ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదని– చేతలు చూపే ప్రభుత్వం అని చెప్పారు. రోడ్లు, కల్వర్టులు నిర్మించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

గ్రామాల్లో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, గ్రామ సుపరిపాలనే మా లక్ష్యమని స్పష్టం చేశారు. సీతారాంపురం అంటే నాకు ప్రత్యేకమైన ఇష్టమని, త్వరలోనే గ్రామంలో నాలుగు రోడ్ల నిర్మాణ బాధ్యత తీసుకుంటానని హామి ఇచ్చారు. పాయకరావుపేటలో యువతకి ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఎన్డీయే పాలనలో సర్పంచ్‌లకు ధైర్యం వచ్చిందని హెూం మంత్రి అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ కు కారణాలను కనుక్కోవాలి...!





- వైద్య నిపుణులతో నిగ్గు తేల్చాలి
- బాధిత గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి
- క్యాన్సర్ బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి
- మరి కొంతమంది బలి కాకుండా త్వరితగతిన స్పందించాలి
- స్థానికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి
- క్యాన్సర్ బాధిత గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కురుపాం / కొమరాడ , పెన్ పవర్ , జులై -02.** పార్వతీపురం జిల్లా కొమరాడ మండలంలోని గంగ రేగువలస, సోమినాయుడు వలస, రాజ్యలక్ష్మి పురం తదితర గ్రామాలను మృత్యుకుంపటిగా మారుస్తున్న క్యాన్సర్ మహమ్మారికి కారణాలను కనుక్కోవాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, జిల్లా నాయకులు కోల కిరణ్ కుమార్, పాలక రంజిత్ కుమార్, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు కొమరాడ మండలంలోని క్యాన్సర్ బాధిత గ్రామాలైన గంగ రేగువలస, సోమినాయుడు వలస గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు క్యాన్సర్ ద్వారా మృతి చెందిన, క్యాన్సర్ తో బాధపడుతున్న బాధితులను, వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు క్యాన్సర్ వచ్చేందుకు అనుమానిస్తున్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది గ్రామ పరిసరాల్లో ఏర్పాటు చేసిన పురుగుల మందు కంపెనీ సమీపంలో పొలం పనులకు వెళ్లిన వారికే అధికంగా క్యాన్సర్ సోకిందనే అనుమానం వెల్లబుచ్చారన్నారు. కొంతమంది తాగునీరని, గ్రామం సమీపంలో ఉన్న క్వారీలు, తాగునీరు, పొల్యూషన్, ఆహారం తదితరివి ఏవైనా కారణం కావచ్చు అని అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. క్యాన్సర్ గా నిర్ధారణ అయిందని, ప్రైవేటు ఆసుపత్రులలో కీమో థెరపీ చేయించుకుంటున్నామని కొంతమంది తెలిపారన్నారు. ప్రభుత్వ పరంగా సేవలు అందటం లేదని పేర్కొన్నారన్నారు. ఇప్పటికే క్యాన్సర్ మహమ్మారి ద్వారా స్థానికుల వివరాలు ప్రకారం దాదాపు పదిమంది వరకు మృత్యువాత పడగా, స్వామి నాయుడు వలస, గంగిరేగివలస ప్రాంతాల్లో మరో 12 మంది వరకు క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు తెలిపారు. సమీపంలోని రాజ్యలక్ష్మి పురం గ్రామంలో మరో ఆరు మంది క్యాన్సర్ బాధితులు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత వైద్యారోగ్య శాఖ స్పందించకపోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో మరి కొంతమంది క్యాన్సర్ కు బలికాకుండా ప్రభుత్వం త్వరగా మేల్కొనాలన్నారు. తక్షణమే వైద్యనిపుణుల బృందంతో క్యాన్సర్ కు గల కారణాలను కనుక్కోవాలన్నారు. బాధిత గ్రామాల్లో వైద్య శిబిరాలు తక్షణమే ఏర్పాటు చేసి, డోర్ టు డోర్ సర్వే చేయించి, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వం అందజేయాలన్నారు. క్యాన్సర్ తో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలు ఆధారం కోల్పోయినట్లయితే ఆయ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఆయా గ్రామాల పట్ల ప్రమాదకరంగా పరిణమించిన ఈ విపత్తు పై పాలకులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, గ్రామాల్లో పర్యటించి క్యాన్సర్ మహమ్మారి హరించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి త్వరలో తమ పార్టీ కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గా మాదవ్





**గాజువాక పెన్ పవర్, జూలై 02:**విజయవాడ ఇంద్ర ప్రస్థానం హొటల్ లో బిజెపి ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన పి.వి.ఎన్ మాధవ్ ని గాజువాక బి జె పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు . కార్యక్రమంలో కార్యక్రమం లో డా.

కరణంరెడ్డి నరసింగరావు, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, ముసలయ్య , నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సీనియర్ నాయకులు పుట్టినరోజు వేడుకలు




**గాజువాక పెన్ పవర్, జూలై 02:**జీవీఎంసీ 72వ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసులో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,షణ్ముఖ మధు పుట్టినరోజులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ హాజరై ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని త్వరలో మన వైఎస్ఆర్సిపి అధికారం లోకి వస్తుందని అందరూ కష్టపడి పార్టీకి పనిచేయాలని చెప్పారు. తదుపరి నాయకులందరూ వారిద్దరినీ దుస్సాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోవింద, ఆర్టీసీ రాజు, శాంతి, మురళి, జానకమ్మ, శ్రీరాములు, చందు, కృష్ణ, కార్తీక్, జయరాం, సాయి, అతీష్, ధనరాజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజల ప్రభుత్వం గా ఉండాలి

జనసేన పార్టీ నాయకుడు ఊలం ఈశ్వర్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 2:**తాజాగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంకడా పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు పిలుపునిచ్చారు. వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడి దోమల ఉత్పత్తికి అవకాశం కలుగుతున్నదని, దాంతో పాటు విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైరల్ ఫీవర్లు పెరుగుతున్నాయని, ప్రజలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వస్తువులు, టైర్లు, రబ్బరు వస్తువుల్లో నీరు నిల్వ ఉండి దోమల ఉత్పత్తికి దారితీస్తాయని వివరించారు. నీటి నిల్వల తొలగింపు ప్రక్రియను ప్రతి ఒక్కరూ ప్రతి వారం స్వయంగా చేపట్టాలని, స్థానిక సంస్థలు నిర్వహించే "డ్రై డే" కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో యాంటీ లార్వా టీమ్ ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేయాలని సూచించారు. దోమ కాటు వేసిన ఏడు రోజుల్లో జ్వరం వస్తే, వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలి. మలేరియా నిర్ధారణైతే 15 రోజులపాటు వైద్యం తీసుకోవాలి. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఆరోగ్య కేంద్రాల్లో లభించేవని పేర్కొన్నారు.ప్రతి చిన్న నీటి నిల్వలో లార్వలు ఉత్పత్తి అవుతాయని, అవి 12 రోజుల వ్యవధిలో దోమలుగా మారి ప్రమాదకరంగా మారతాయని హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జల నిల్వలు తొలగించి వ్యాధుల నివారణకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన పీఓ..





**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూలై 2 :** పార్వతీపురం ఐటీడిఏ పరిధిలో గల పలు ఆదర్శ, వసతి గృహ పాఠశాలలను ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గుమ్మలక్ష్మీపురంలోని ఏకలవ్య ఆదర్శ వసతి పాఠశాలను సందర్శించిన ఆయన అనంతరం భద్రగిరిలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి జూనియర్ కళాశాలని, కొత్తగూడలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులను పరిశీలించిన ఆయన అక్కడి విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. తదుపరి వంటశాలల సౌకర్యాలను, నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార నాణ్యతను, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి సమీక్షించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులతో మమేకమై వైద్య సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో పారిశుధ్యం తప్పనిసరిగా చేయాలని, ప్రతిరోజూ శుభ్రం చేయాలని పీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏటిడబ్ల్యూ ఓ, తహశీల్దార్, ఎంపీడీఓ, గిరిజన సంక్షేమ శాఖ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వనపల కాసులమ్మ సారాధ్యంలో గ్రామసభ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన వార్డు సభ్యులు కూటమి నాయకుల సమక్షంలో గ్రామసభ నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయితీ యొక్క పలు సమస్యలను గురించి చర్చించారు. క్లాప్ మిత్రులకు యూనిఫామ్ బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోర్ర రఘునాథ్, వంతల చిలకమ్మా,పొత్తురు సోములమ్మ,మర్రి ఝాన్సీ, కూటమి నాయకులు పోత్తూరు కొండలరావు, సెక్రటరీ శివ, వీఆర్వో అచ్చిబాబు, సచివాలయం సిబ్బంది రమేష్,ఆదినారాయణ. వైసీపీ నాయకులు వనపల రాజేష్,లోంజా గణపతి, పేసా కమిటీ సభ్యులు ఆశ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి కి సన్మానం ..



**కురుపాం, పెన్ పవర్, జులై-02,**జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పార్వతీపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. భారత దేశంలో మొట్ట మొదటి సారిగా భారత ప్రభుత్వం వైద్యుల దినోత్సవం 1991 జూలై ఒకటవ తారీఖున ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు మరియు పశ్చిమ బెంగాల్ మొదటి ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ ఆయన వైద్య రంగానికి చేసిన కృషి ని గుర్తు చేసుకుంటూ ఆయన గౌరవార్థం ఈ జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకొని ఆయనకు నివాళు లు అర్పిస్తారు. యాదృచ్చికం ఏమంటే అతను జూలై 1 వ తారీఖు 1882 న జన్మించారు, అదే జూలై 1వ తారీఖు 1962 న మరణించారు. ఈ సందర్భంగా పార్వతీపురం పట్టణంలో వైద్య సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖ వైద్యులకు ఘనంగా సన్మానం చేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన్యం జిల్లాలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విరివిగా నేత్ర వైద్య సేవలు అందిస్తున్న నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి కి సన్మానం చేసి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు నగేష్ రెడ్డి చేస్తున్న నేత్ర వైద్య సేవలను కొనియాడారు.

## 40 లీటర్ల నాటు సారా స్వాధీనం ఒకరు అరెస్ట్... ఇంకొకరు పరారీ...



**కురుపాం ,పెన్ పవర్, జులై -02,**
మండల కేంద్రం లో గల రెల్లివీధి లో కురుపాం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు వారి సిబ్బంది తో కలిసి
అక్రమంగా నాటు సారా అమ్మకం గూర్చి వచ్చిన సమాచారం లో భాగంగా బుధవారం దాడులు చేసి నాటు సారాయీ అమ్మకం చేస్తున్న దొనక వీధి కి చెందిన పోరాపు ఆరవిందు ను అదుపులోకి తీసుకొని అతడి వద్దనుండి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని , ఇతడికి నాటు సారా సప్లయ్ చేసి ఇతడిచే సారాయి అమ్మిస్తున్న రెల్లీ వీధిగ్రామానికి చెందిన రాయిపిల్లి ప్రవీణ్ కుమార్ అక్కడి నుంచి తప్పించకొని పారిపోయాడు అని అతడిపై పై కూడా కేసు నమోదు చేశామని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. అరవింద్ ను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తము కోర్టులో హాజరుపరిచామన్నారు.రాయుపల్లి ప్రవీణ్ కుమార్ పై గతంలో కూడా సారాయి కేసు నమోదుచేసి అరెస్ట్ చేసి బైండోవర్ చేశామని తదుపరి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి అపరాధ రుసుమును కూడా వసూలు చేస్తామని చెప్పారు.

ఈ సందర్బంగా సీఐ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామలలో తరచుగా నాటుసారా తయారీ, రవాణా,అమ్మకాలు చేస్తు పట్టుబడుతున్న వారిపై మరియు నాటు సారాయీ వ్యాపారానికి పరోక్షంగా సహకరిస్తున్న వారిని స్పెషల్ స్క్వాడ్ ల సహాయంతో ట్రాక్ చేస్తున్నామని అటువంటి వారు మరలా పట్టుబడితే అటువంటి వారిపై పీడి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు.

. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునుల హవా...



**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 2 :**పీజీ ఎంట్రన్స్ టెస్ట్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునులు హవా చాటారు, ఎంఏ హిందీలో బోడ్నాయక్. రాణి, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ 31 ర్యాంక్, మిగిలిన విద్యార్థునులు వెయ్యిలోపు ర్యాంకులతో ఫిజిక్స్ లో వి.నిర్మల జ్యోతి, ఏ.శాంతి,పి.సౌజన్య, పి.సత్యవతి,బోటనీలో పి.సత్యవతి, వి. సంధ్యారాణి, మ్యాథ్స్ లో జి.బ్రహ్మాజీ, కెమిస్ట్రీలో ఎం.చంద్రకళ, ఎకనామిక్స్ లో పి.శివాని, ఇంగ్లీషులో టి.మణి, ర్యాంకులు సాధించారు ర్యాంకులు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ మరియు అధ్యాపకులు అభినందించారు.

# దామనపల్లిలో టీడీపీ పంచాయతీ కమిటీ ఏకగ్రీవం

**పంచాయతీ టీడీపి అధ్యక్షునిగా సాగిన బాలరాజు ఏకగ్రీవ ఎన్నిక**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 2:** దామనపల్లి పంచాయతీలో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) పంచాయతీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు అధ్యక్షుడుగా సాగిన బాలరాజు,ఉపాధ్యక్షుడుగా కూడ పల్లం నాయుడు ప్రధాన కార్యదర్శిగా బురిడి నాగరాజు, కోశాధికారిగా కూడ పెదబ్బాయి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే కార్యదర్శులుగా సాగిన చిన్నయ్య పడల్,సమీడా గోవిందరావు,ఉల్లి సత్యనారాయణ,పనసల చిట్టిబాబు.సహాయ కార్యదర్శులుగా పాంగి అప్పారావు,కూడ నాగరాజు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, జీకే వీధి మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, టీడీపీ నాయకులు చిన్నయ్య పాడల్, జనసేన పంచాయతీ అధ్యక్షులు మాదల సతీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మత్య రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త కమిటీకి నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఈనెల 5న వై ఎన్ పాకలు లో సిపిఐ సమితి సమావేశం...



**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 2 :** ఈ నెల 5న వై ఎన్ పాకలు లో సిపిఐ సమితి సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు ఈ సమావేశమునకు సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు కావున ఈ సమావేశానికి మండలంలోని సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు తప్పక హాజరు కావాలని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉల్లిసూరిబాబు కోరారు.

## మంగళపాలెం గ్రామంలో గోడ కూలి కుటుంబానికి నష్టం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ మంగళ పాలెం గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి గ్రామంలో నివసిస్తున్న మర్రి కామేశ్వరరావు యొక్క పెంకుటిల్లు గోడ కూలిపోయింది.ఈ సంఘటనలో కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడినప్పటికీ, వారికి ఆర్థిక నష్టం జరిగింది.ఈ విషయంపై స్పందించిన సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ, తుఫాను కారణంగా గోడ కూలిన ఈ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన మండల అధికారులు, బాధిత కుటుంబాన్ని పరిశీలించి అవసరమైన అంగీకార నివేదికను సిద్ధం చేయాలని చెప్పారు.మర్రి కామేశ్వరరావుకు ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వం ఈ విషయంలో సత్వర స్పందన చూపి, బాధిత కుటుంబానికి తగిన సాయం అందించాలని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.


## పాడేరు డిపోకు చెందిన పాడేరు-మంప బస్సు మార్గమధ్యంలో నిలిపివేత

- ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం



**గూడెం కొత్త వీధి పెన్ పవర్, జూలై2:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఆర్టీసీ డిపోకు చెందిన ఏపీ 31జెడ్ 031 నెంబర్ గల బస్సు బుధవారం ఉదయం పాడేరు నుంచి మంప దిశగా ప్రయాణిస్తుండగా, జీకే వీధి మండలం చాపరాతిపాలెం వద్ద మరమ్మత్తులకు గురై మార్గమధ్యంలో ఆగిపోయింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తీవ్ర వర్షం కారణంగా ప్రయాణికులు తడిసి ముద్దయ్యారు. తగిన ప్రత్యామ్నాయ సదుపాయం లేకపోవడంతో, వారు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. డ్రైవర్, కండక్టర్ మరియు మెకానిక్‌లు ఎంతగానో ప్రయత్నం చేసి బాగు చేసినట్లు తెలిసింది. ఘటనపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎడతెరిపిలేని వర్షం పొంగి పొర్లుతున్న వాగులు వంకలు జన జీవనం అస్తవ్యస్తం







**పెన్ పవర్ :జీ. మాడుగుల మండలం. అల్లూరి సీతారామరాజు జిల్లా జులై (2)**
జీ. మండలంలో సుమారు పది రోజులనుండి కురుస్తున్న వర్షాలు కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు వల్ల రహదారులు బురదమయం వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని గ్రామాలకు వెళ్ళడానికి వాగులు పొంగిపోవడం వలన ప్రజలు గ్రామాలలోబయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ వర్షం కారణంగా పంటపొలాలు పూర్తిగా జలమయం అయ్యాయి.
జీ. మాడుగుల మండల కేంద్ర లో హైవే 516 తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయి రోడ్డు మొత్తం బురద మయం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

## జీవీఎంసీ కమిషనర్ తో మర్యాదపూర్వక భేటీ



**పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు.**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 01 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ ను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజ కవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా వారిరువురూ విశాఖ నగర అభివృద్ధి పై, నగర ప్రజలకు కల్పిం చే మౌలిక వసతులు, అందించే సంక్షేమ కార్యక్ర మాలు తదితర అంశాలపై వారు చర్చించుకు న్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి,, కార్పొరేటర్ కందుల నాగరాజు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో ముమ్మరంగా మెడికల్ క్యాంపులు

**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 2:** మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బాలుర వసతి గృహాల్లో ముమ్మరముగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కొయ్యూరు బాయ్స్1, . బాయ్స్2 వసతి గృహాల్లో డా. హేమంత్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. దీనిలో సుమారు 50 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి తగిన మందులు అందించారు. పిల్లలు అందరూ ఆరోగ్యంగానే బాగానే ఉన్నారని, అయితే ప్రస్తుత వాతావరణం దృష్ట్యా విద్యార్థులకు వేడి నీరు అందించాలని వైద్యాధికారి సూచించారు.అలాగే వంటగదిలోనూ, చుట్టుపక్కల శుభ్రంగా ఉంచమని హాస్టల్ వార్డెన్ లకు తెలిపారు. స్కూల్ పిల్లలకు కూడా ఆరోగ్య విద్య బోధించారు. ఈ మెడికల్ క్యాంపు లో సిహెచ్ ఓ ప్రశాంత్ కుమార్. హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ. ఎమ్ ఎల్ హెచ్ పి



శ్రావణి, ఆశా కార్యకర్తలు, పలువురు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## బెంగాలీ అసోసియేషన్ 50 కుటుంబాలు జనసేనపార్టీ లో చేరిక




**విశాఖ దక్షణం, పెన్ పవర్, జూలై 02 :**విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరి యు జనసేన పార్టీ నగర అధ్యక్షులు అయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 38 వార్డ్ జనసే న పార్టీ ఇంచార్జి కొల్లి సింహాచలం, హీరా మరియు సలీం ఆధ్వర్యంలో 38వ వార్డ్ కు చెందిన బెంగాలీ అసోసియేషన్ కు చెందిన షేక్ రాజవులహక్, షేక్ ఇస్మాయిల్, షేక్ నూర హుస్సేన్, షేక్ అల్లాహ్ ఉద్దీన్, ఎం.డి. ఫారుక్ తదితరులు సుమారు 50 కుటుంబాలు సీతంపే టలో గల జనసేనపార్టీ నగర కార్యాలయం నం దు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, వారం దరికీ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించా రు,ఈ సందర్బంగా బెంగాల్ అసోసియేషన్ అడ్వైసర్ షేక్ రాజహ్ ఉల్లా హక్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసే అభివృద్ధి పనులకు, సేవ కార్యక్రమాలకు, స్వచ్ఛందంగా మా బెంగాలీ అసోసియేషన్ జనసేనపార్టీ లో జాయిన్ అయ్యారన్నారు, అనంతరం లిఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినవారందరికి ధన్యవా దములు తెలియచేసారు, భవిష్యత్తు లో దక్షిణ నియోజకవర్గం లో మరిన్ని అభివృద్ధి పనులు, సేవ కార్యక్రమాలకు చెప్పడతాము అని అన్నా రు, భవిష్యత్తు లో సౌత్ నియోజకవర్గాన్ని మో డల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానన్నారు,
ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సౌత్ ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి, 38 వార్డ్ జనసేన వార్డ్ అధ్యక్షు లు వెంకట్ అరుణ్, జనసేన నాయకులు హరికృ ష్ణ 31 వార్డ్ ఇంచార్జి మర్రివేముల శ్రీనివాస్ మరియు 38 వ వార్డుకు చెందిన జనసైనికులు, వీరామహిళలు పాల్గొన్నారు.

## వర్షంలో సైతం శానిటేషన్ పనులు

- పనులను పరిశీలించిన ఎంపీడీవో





**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జులై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన శానిటేషన్ పనులను వర్షంలో సైతం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో పాపారావు తో కలిసి పరిశీలించారు. దగ్గరుండి శానిటేషన్ పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనారోగ్య సమస్యలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. పంచాయతీలోని గ్రామాలు అన్నిటిలో శానిటేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ,వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్,ఆర్డబ్ల్యూఎస్ జెఈ కళ్యాణ్ బాబు, పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినయ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలి
- వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మాజీ పిఏసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని గూడెం కొత్తవీధి మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం గిరిజన ప్రాంతంలో అధికంగా ఉందని కావున ప్రభుత్వాధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, గ్రామాలలో శానిటేషన్ పనులు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ప్రజలు కూడా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందుకు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వర్షానికి తడవకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే వర్షాలు కారణంగా త్రాగే నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది కనుక నీటిని వేడి చేసి త్రాగాలని సూచించారు.వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లే అవకాశం ఉంది కనుక వాగులు కాలువలు దాటేటప్పుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనారోగ్యం సమస్యలు సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రభుత్వాధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## వైసిపి అధినేతతో.. వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్ భేటీ...



**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 2 :**వైసిపి రాష్ట్ర యువజన విభాగం సమావేశం మంగళవారం తాడేపల్లి లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో జరిగిందని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్ తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర యువజన విభాగం నాయకులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారని అచ్యుత్ తెలిపారు. రాజకీయాల్లో ఎదుగుదలకు యువజన విభాగం పదవి అత్యంత కీలకమని, అది తొలి అడుగుకాగా, ఎమ్మెల్యే కావాలన్నదే ఆ పదవుల్లో ఉన్న వారి లక్ష్యం అవ్వాలని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ అచ్యుత్ పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవడం, ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించడం, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలవడం, వారితో కలిసి పోరాడటం ఈ మూడు లక్షణాలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అప్పుడే రాజకీయాల్లో ఎదుగుతారని దిశానిర్దేశం చేసినట్లు అచ్యుత్ తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు అవకాశం ఉంటుందని, దీనికి సంబంధించి కార్యాచరణ మొదలుపెట్టాలని పిలుపునిచ్చారని అన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

- గడపగడపకు విజయవంతంగా ప్రచారం నిర్వహించాలి.
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.



**అరకులోయ పెన్ పవర్ 2 :** అరకులోయ మండల కేంద్రంలో వైసిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. బాబు సూర్యుడ మోసం గ్యారంటీ నినాదాలతో

గడపగడపకు విజయవంతంగా ప్రచారం నిర్వహించాలని అరకు ఎమ్మెల్యే మత్యలింగం కార్యకర్తలను నిర్దేశం చేశారు.ఆయన మాట్లాడుతూ.వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ,మోసం గ్యారెంటీ'.ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు,అమలు చేయకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తు..'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ శుక్రవారం 04. జూలై.2025 ఉదయం 10 గంటలకు అల్లూరి జిల్లా కేంద్రంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.పార్టీ పెద్దలు రీజినల్ కో- ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, వైసీపీ అల్లూరి జిల్లా పార్టీ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ పాల్గొంటారని వారు తెలిపారు.జడ్పీటీసీలు,ఎంపీపీలు,రాష్ట్ర జిల్లా,మండల స్థాయి అనుబంధ సంఘ నాయకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోవైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు,మాజీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కె.అశోక్, జడ్పీటీసీ శెట్టి రోషిణి,డుంబ్రిగూడ మండలం జడ్పీటీసీ చట్టారి జానకమ్మ,అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నీలవేణి. జిల్లా అఫీషియల్ స్పోక్స్ పర్సన్ కోర్ర గాసి. ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి. జిల్లా మేధావి వర్గం జిల్లా అధ్యక్షులు కిల్లో రాజా రమేష్. సమిడ వెంకట పూర్ణిమ. బత్తిరి రవిప్రసాద్. అప్పాలు. సోషల్ మీడియా ఇన్చార్జ్ రామ్. అధ్యక్షుడు స్వాభీ రామ్మూర్తి. పాంగి పరశు రామ్. సూర్యనారాయణ రావు. పాంగి అనిల్. చంద్రు బాబు.కితలంగి సర్పంచ్ ఓరాబోయిన సుబ్బారావు.,తదితరులు పాల్గొన్నారు.

## గూడెం కొత్తవీధి మండలంలో టీడీపీ గ్రామ కమిటీలు

ఏకగ్రీవంగా కమిటీల ఎన్నిక



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు గూడెం కొత్తవీధి మండల పరిధిలోని దామనపల్లి, పెదవలస, లక్కవరపు పేట, దేవరపల్లి పంచాయతీలలో గ్రామ కమిటీలు బుధవారం ఏకగ్రీవంగా ఏర్పాటయ్యాయి. ఈ కార్యక్రమం జీకే వీధి మండల అబ్జర్వర్ తుడుము సుబ్బారావు సమక్షంలో, మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొర్రా బలరాం, మండల మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, పంచాయతీ మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, రింతాడ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొట్టడం శరబన్న దొర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలపర్చే దిశగా గ్రామ కమిటీలు పనిచేస్తాయని, పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తల భాగస్వామ్యం కొనసాగుతుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి ఆదేశాలతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

- ఇంటింటికి ప్రచారం చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 2 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జీవీఎంసీ 56వ వార్డు పైడిమాంబకాలనీ నుంచి గవర కంచరపాలెం వరకు ఇంటింటికి తిరిగి, గడిచిన గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రోడ్లు, గ్రౌండ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డ్ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, మరియు వార్డు నియోజకవర్గ ముఖ్య నాయకులు అధ్యక్షులు కార్యదర్శి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు





- మౌలిక వసతులు కల్పనకు జీవీఎంసీ యంత్రాంగం కృషి
- తాటిపూడి రిజర్వాయర్ వద్ద తారు రోడ్లును ప్రారంభం
- విశాఖ నగర మేయర్, ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి
- కొండపల్లి శ్రీనివాస్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జూలై 02:** విశాఖ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవస రమయ్యే మౌలిక వసతులు కల్పనకు జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన విజయనగరం జిల్లా మధుపాడ గ్రామం కృష్ణాపురం వాటర్ హెడ్ వర్క్స్ వద్ద సుమారు రూ.2.64 కోట్ల జీవీఎంసీ నిధులతో పున:నిర్మా ణం చేపట్టి అభివృద్ధి పరచిన తారు రోడ్లను రా ష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలకు అవసరమయ్యే మంచి నీరు తాటిపూడి రిజర్వాయర్ ద్వారా సరఫరా అవుతుందని అందులో భాగంగా కృష్ణాపురం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద పున:నిర్మాణం చేపట్టి అభివృద్ధి పరచిన తారు రోడ్లను ప్రారంభించా మని, కృష్ణాపురం హెడ్ వాటర్ వర్క్స్ నుండి మధుపాడ గ్రామం వరకు సుమారు రూ. 134. 83 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పరచి న తారు రోడ్డును మధుపాడ జంక్షన్ నుండి తాటిపూడి రిజర్వాయర్ ప్రధాన రహదారి వరకు సుమారు రూ.129 లక్షల అంచనా వ్యయంతో మరొక తారు రోడ్డు ను ఎం ఎస్ ఎం ఈ మంత్రితో కలిసి ప్రారంబించామన్నారు.

అనంతరం ఎంఎస్ఎమ్ఈ మంత్రి మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాడైన పట్టణ గ్రామీణ రోడ్లు పునర్ని ర్మాణానికి, నూతన రోడ్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పనులు ప్రారంభించి నిర్మా ణాలు చేపట్టిందన్నారు. సుమారు రూ.2.64 కోట్లతో తాటిపూడి రిజర్వాయర్, మధుపాడ గ్రామం, కృష్ణాపురం వాటర్ హెడ్ వర్క్స్ వరకు తారు రోడ్లు పున:నిర్మించి నేడు వాటిని ప్రారంభించామని తెలిపారు.అనంతరం నగర మేయర్ తాటిపూడి వాటర్ హెడ్ పైప్ లైన్ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ, పలువురు నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలో డెంగ్యూ నివారణ పై అవగాహన సదస్సులు

- నీటి నిల్వలు,పూల కుండీలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 02 :** జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు సందర్భంగా నగర ప్రజలకు డెంగ్యూ పై అవగాహన కల్పిం చాలని జీవీఎంసీ మలేరియా అధికారులను ఆదేశించడం అయినదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జులై 1 నుండి జూలై 31 వరకు జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు సందర్భంగా జీవీఎంసీ మలేరియా విభాగం, జిల్లా మలేరియా విభాగం సంయుక్తంగా ప్రజలలో డెంగ్యూ నివార ణ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నెల రోజులు పాటు సచివాలయాల పరిధిలో గల వార్డు సచివాలయం కార్యదర్శులు డెంగ్యూ నివారణ పై ప్రజలకు విస్తృతంగా అవ గాహన కల్పించాలని ఆదేశించ ఆదేశించడమై నదని తెలిపారు.డెంగ్యూ వ్యాధిని కలుగచేసే వైరస్ ఎడిస్ ఈజిప్ట్ అనే దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ దోమ ఇంటి చుట్టుపక్కల ఉండే మంచినీటి నిల్వ ఉన్నచోట్ల గుడ్లు పెట్టి లార్వా, ప్యూపా గా మారి చివరకు దోమగా వృద్ధి చెంది మనిషిని పగటిపూట కుట్టి డెంగ్యూ వ్యాధిని కలుగజేస్తుందన్నారు. వర్షాకా లంలో డెంగ్యూ దోమలు ఎక్కువగా వృద్ధి చెందు తాయని, అందుకు ప్రజలు డెంగ్యూ నివారణ పై అవగాహన కలిగియుండాలన్నారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, ఇంటిలో ప్రతి మూ డు రోజులకు ఒక్కసారి మంచి నీటిని మార్చాల ని, ఇంటిపైన వాటర్ ట్యాంకులకు పూర్తిగా మూ తలు బిగించి ఉంచాలని, కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగములో ఉన్న నీటి నిల్వలు,పూల కుండీలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు ఉపయోగించాలని, కాళ్లు, చేతులకు పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, ఇంటి కిటికీలకు మెస్స్ లు అమర్చాలని తెలిపారు.జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగంలోని మలేరియా సిబ్బంది డోర్ టు డోర్ వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలిం చి ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణ, తీసుకోవ లసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా చర్య లు చేపట్టాలని జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారు లను, బయాలజిస్ట్ ను ఆదేశించామని కమీషన రు తెలిపారు.

## ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు కొత్త మోటారు సైకిళ్లు కేటాయింపు





జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 2 :** రహదారి భద్రతను మెరుగుపరిచే ఉద్దేశంతో, అనకాపల్లి జిల్లాకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి కొత్తగా 16 మోటారు సైకిళ్లు కేటాయించబడ్డాయి. ఇవి ఇప్పటికే జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. ఈ రోజు అనకాపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రోడ్డు పై జెండా ఊపి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మోటారు సైకిళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో సమర్థవంతంగా స్పందించేందుకు మోటారు సైకిళ్లను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో వినియోగిస్తామన్నారు.

కేటాయించిన వాటిలో 15 %ఱూ% అపాచీ, 1 రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిల్ ఉన్నాయి. ప్రతి మోటారు సైకిల్ సైరన్, బ్లింకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రౌడ్ కంట్రోల్ టెక్నాలజీతో ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే సంఘటనలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వీటిని ఉపయోగించి తక్షణమే చేరుకునే అవకాశం లభిస్తుందన్నారు.

ఫోర్-వీలర్లు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడా పోలీసులు సత్వరంగా చేరుకునేలా ఈ మోటారు సైకిళ్లు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రధాన రహదారులు, ట్రాఫిక్ హబ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్.బి. ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, అనకాపల్లి రూరల్ ఎస్సై రవికుమార్, ట్రాఫిక్ ఎస్సైలు శేఖరం, సత్యనారాయణ, అర్జునరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సంకాడలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకడ పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ అధ్యక్షతన వైస్ ఎంపీపీ లోత దేవుడు, కూటమి నాయకుల సారాధ్యంలో గ్రామ సభ నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై చర్చించారు. పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస,లకవరపు పేటలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 2:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బుధవారం రోజు పెదవలస మరియు లకవరపు పేట పంచాయతీలలో "సూపరి పాలన"లో భాగంగా "తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో, మండల అబ్జర్వర్ తుడుము సుబ్బారావు సమక్షంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి అవి ప్రజలకు కలిగే లాభాలను వివరించారు.

ప్రస్తుతం అమలులో ఉన్న ముఖ్యమైన పథకాలలో నిరుద్యోగుల కోసం డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పన,మహిళలకు ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ రూ.3000 నుంచి రూ.4000 పెంపు,తల్లికి వందనం పథకంలో విద్యార్థులకు వార్షికంగా రూ.15,000 మంజూరు,వచ్చే నెల నుంచి అమల్లోకి రానున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపిటిసి పసుపులేటి నాగమణి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి కొర్రా బలరాం, జీకే వీధి మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, పెదవలస గ్రామ కమిటీ అధ్యక్షులు పంద్ర నూకరాజు, ప్రధాన కార్యదర్శి రాంబాబు, సీనియర్ నాయకులు కంకిపాటి కృష్ణమూర్తి, కంకిపాటి గిరిబాబు, యూనిట్ ఇన్చార్జి శెట్టి రామారావు, బూత్ ఇన్చార్జి గడుతూరి ఈశ్వరరావు, స్థానిక మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ, ప్రతి బూత్ లో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# కార్పొరేటర్ ఇమ్రాన్ని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న దొడ్డి కిరణ్






**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 2 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యువజన విభాగా అధికార ప్రతినిధి మారియా 66వ వార్డ్ కార్పొరేటర్ ఇమ్రాన్ని పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువ కప్పి, సన్మానం చేశారు ఈ కార్యకారంలో విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ చందు యాదవ్, రాష్ట్ర యువజన విభాగ జోనల్ ప్రెసిడెంట్ అంబటి శైలేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 2 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# డబల్ డెక్కర్ బస్ ట్రయల్ రన్






- నగర ప్రజలకు, విహారయాత్రికులకు కొత్తగా డబుల్ డెక్కర్ బస్సులు
- రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జూలై 02 :** విశాఖ నగర ప్రజలకు, విహారయాత్రికులకు కొత్త గా డబుల్ డెక్కర్ బస్సులను విశాఖ నగరంలో త్వరలో అందుబాటులోకి వస్తాయని ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. బుధవారం టూరిజం అభివృ ద్ధి కార్యక్రమాలపై విశాఖ జిల్లాకు విచ్చేసిన ఆయన విశాఖపట్నం ,విజయనగరం జిల్లాల అధికారులతో విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సమావేశం నిర్వహించిన అనంతరం సాగర్ నగర్ బీచ్ వద్ద ఏపీ ఈపీడీసీఎల్ కార్యా లయం ప్రాంగణంలో డబుల్ డెక్కర్ బస్సులను , సంబంధిత చార్జింగ్ స్టేషన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ త్వరలో ప్రజలు, విహారయాత్రికుల కొరకు హాఫ్ ఆన్ -హాఫ్ ఆఫ్ పేరుతో డబల్ డెక్కర్ బస్సులు సిటీ ఆఫ్ డెస్టినీ అయిన విశాఖ నగరంలో అందుబాటులోకి రానున్నా యన్నారు. అందుబాటులో ఉన్న రెండు డబుల్ డెక్కర్ బస్సులలో అన్ని సౌకర్యా లను , బస్సులకు సంబంధిత చార్జింగ్ స్టేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించి బస్సుల ట్రయల్ రన్ ను నిర్వహించారు. త్వరలో అందుబాటులోకి రా నున్న డబుల్ డెక్కర్ బస్సులు విశాఖపట్నం కి సరికొత్త బ్రాండింగ్ ను తీసుకొస్తాయని, టూరి జం ద్వారా విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ బస్సులన నిర్వహ ణపై ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని, అలాగే ప్రయాణికులకు, విహారయాత్రికులకు బస్సుల ను తరచుగా అందుబాటులో ఉండేటట్లు నిర్వ హణ చేపట్టాలన్నారు. గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, టూరిజం శాఖ, సం యుక్తంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ వారి సౌజన్యంతో అందుబాటులోకి రానున్న ఈ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలో విశాఖ నగరం లో అధికారికంగా ప్రారంభం కానున్నాయ న్నారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలకు, నగరానికి విచ్చేస్తున్న తీర్థ, విహారయాత్రికులకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు మరింత సౌకర్యవం తంతో, ఆకర్షణీయతతో కూడిన ఆహ్లాదకర ప్రయాణానికి అనువుగా ఉంటాయన్నారు. ఈ బస్సులను స్కూల్ పిల్లల ఎక్స్పీరియన్స్ ట్రిప్పుల ప్రయాణానికి వినియోగిస్తే బాగుంటుం దని ప్రత్యేక కార్యదర్శి కి తెలిపారు. సాంకేతికత తో కూడిన ఈ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సులను ప్రజలు వినియోగించుకునేందుకు సౌకర్యవంతంగా ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి మాధవి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పిల్లల ప్రతిభను ప్రోత్సహించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా






జిల్లా ఎస్పీ చేతుల మీదుగా స్కాలర్షిప్ లు, ప్రశంసా పత్రాలు అందజేత

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 2 :** పోలీసు కుటుంబాల పిల్లలను ఉన్నత విద్యలో ప్రోత్సహిస్తూ, వారికి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగడానికి ప్రేరణనిస్తూ జిల్లా పోలీస్ అసోసియేషన్ అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ గల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా అందజేయడం జరిగింది. 2024-25 విద్యాసంవత్సరం లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 26 మంది పోలీసు కుటుంబాల విద్యార్థులకు రూ.1.30 లక్షల విలువైన స్కాలర్షిప్‌లను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాలను సాధించడం సులభమని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా, వారి పిల్లలు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లాలని, మంచి ర్యాంకులు సాధించి, భవిష్యత్తులో స్థిరపడాలని కోరుకుంటున్నామని, ఈ కార్యక్రమం ప్రతి విద్యార్థిలో కొత్త స్ఫూర్తిని నింపుతుందని తెలిపారు.

విద్యార్థులతో జిల్లా ఎస్పీ శ్రద్ధగా వారి సాధించిన మార్కులు, ప్రస్తుత చదువులు, భవిష్యత్తు లక్ష్యాలు తెలుసుకొని వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల ఉత్సాహాన్ని పరిశీలించిన ఎస్పీ, వారికి సాధ్యమైనంత సహాయం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, రమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ అసోసియేషన్ అడహాక్ అధ్యక్షులు సిసిఎస్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ట్రెజరర్ లలిత, సభ్యులు మొహిద్దిన్, అచ్చయ్య, భూలోక, సత్యనారాయణ, మల్లీశ్వరి, శేషాద్రి, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘ సభ్యుడు ఎస్ఐ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.







## బలభద్ర సుభద్ర సమేత జగన్నాథ

- వామన -నృసింహ స్వామి అవతారంలో జగన్నాథుడు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 02 :** బలభద్ర సుభద్ర సమేత జగన్నాధ స్వామి వారు బుధవారం వామన, నృసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, లలిత సహస్ర నామార్చ న, మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి కనిపించారు. ఫెస్టివల్ ఆఫీసర్ టి అన్నపూర్ణ పర్యవేక్షణలో జగన్నాధ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. రాజగోపాల రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పా ట్లు చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తుల కు అన్న సంతర్పణ చేసారు, సాయంత్రం న్యా యవాదుల బృందం వారిచే సంగీత విభావరి మరియు చందన డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.

# కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు సమర్థవంత పాలన





-కౌన్సిలర్ చింతకాయల రాజేష్

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 02) :** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నర్సీపట్నం నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్లు, ఇన్‌చార్జీలు, మండల నాయకుల సమక్షంలో శివపురంలోని లియో గ్రాండ్ వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో నిర్వహించబడుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో పింఛన్లు పెంచి నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్ల మేరగా పంపిణీ చేసిందని, ఏడాదిలో మొత్తంగా రూ.34 వేల కోట్ల వ్యయం జరిగినట్టు చెప్పారు. అలాగే, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా మొదటి సంతక హామీని నెరవేర్చిన ప్రభుత్వం ఇదేనని తెలిపారు. దీపం-2 పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం ద్వారా ఇప్పటివరకు కోటి సిలిండర్లు పంపిణీ కాగా, ఈ పథకం అమలుకు ఏటా రూ.2684 కోట్లు ఖర్చవుతోందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడం, అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి ఇప్పటివరకు రూ.1200 కోట్లతో 20 వేల కి.మీ. రోడ్లను బాగుచేయడం, 203 అన్న క్యాంటీన్లతో పాటు మరో 61 అన్నా క్యాంటీన్లు సిద్ధంగా ఉండటం, చెత్త పన్ను రద్దు చేసి పేరుకుపోయిన 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించడం వంటి కీలక చర్యలు చేపట్టినట్టు వివరించారు. అలాగే అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఎనిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేంద్ర ప్యాకేజ్ మంజూరు కావడం, విశాఖపట్నాన్ని కేంద్రంగా మార్చి సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు చేయడం, జనరల్ మేనేజర్‌గా సందీప్ మాథుర్ నియామకం వంటి అంశాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, కల్వర్టులు, స్మశానాల అభివృద్ధి, సాగునీటి పథకాలు, పాఠశాలల అభివృద్ధి, మున్సిపాలిటీలో రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ఇప్పటివరకు రూ.118 కోట్లను ఖర్చు చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జడ్పిటిసి సుకల రమణమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బిందు సేద్యం పరికరాలకి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రైతులకి ఊరటనిచ్చే విధంగా బిందు సేద్యం పరికరాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయ్యింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2000 హెక్టార్ల భూమిపై సూక్ష్మ సేద్యం చేపట్టేందుకు పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా బిందు (డ్రిప్) మరియు తుంపర్ల (స్ప్రింక్లర్) సేద్య పరికరాలను రైతులకు రాయితీ ధరలపై అందజేయనున్నారు.

**రాయితీల వివరాలు ఇలా ఉన్నాయి:**

డ్రిప్ సేద్యానికి 5 ఎకరాల్లోపు భూమి గల ఎస్సీ/ఎస్టీ రైతులకు 100% రాయితీ.5-10 ఎకరాల భూమి గల ఎస్సీ/ఎస్టీ రైతులకు 90% రాయితీ.5 ఎకరాల్లోపు భూమి గల ఇతర రైతులకు 90% రాయితీ.5-10 ఎకరాల భూమి గల ఇతర రైతులకు 70% రాయితీ.12.5 ఎకరాల పైబడి భూమి గల పెద్ద రైతులకు 50% రాయితీ.తుంపర్ల సేద్యం (స్ప్రింక్లర్ ఇరిగేషన్)కు

చిన్న, మధ్య తరహా మరియు ఇతర రైతులకు 50% రాయితీ పై స్ప్రింక్లర్ సెట్లు అందుబాటులో ఉంటాయి.ఈ పథకం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించడం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ సేద్యం వలన సాగు ఖర్చులు తగ్గడంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తి మరియు అధిక నికర ఆదాయం పొందవచ్చున్నారు

**అర్హత గల రైతులు దరఖాస్తు చేయవలసిన పత్రాలు:ఆధార్ కార్డు ప్రతినకలు,సాగు భూమి యొక్క 1బి,బ్యాంకు పాస్‌బుక్ కాపీ,ఎస్సీ/ఎస్టీ రైతులు అయితే కుల ధృవీకరణ పత్రం,మొబైల్ నెంబర్.**

రైతులు సమీప రైతు సేవా కేంద్రం ( ఆర్.బి.కె) వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేగాక, 7 సంవత్సరాల కిందట రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు పొందిన రైతులు కూడా మళ్లీ ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.మరింత సమాచారం కోసం జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ ఎ.బి. రాజశేఖరం (ఫోన్: 7995087036), ఇంజినీరింగ్ అధికారిణి పి. ధారలక్ష్మి (ఫోన్: 9553443946) లేదా సంబంధిత ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించవచ్చు.ఈ అవకాశాన్ని జిల్లా రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు



## అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం ప్రాజెక్టులు

- భవిష్యత్తు అవసరాల దృష్ట్యా స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాలి
- విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో సమీక్షించిన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 02 :** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్టణంలో టూరిజం ప్రాజెక్టుల రూపకల్పన జరగాలని, భవిష్యత్తులో నిర్వహించబోయే ప్రతిష్టాత్మక కార్యక్రమాల నిమిత్తం స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాల్సి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. బుధవా రం జిల్లాకు విచ్చేసిన ఆయన విజయ నగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావే శమయ్యారు. తొలుత ఉమ్మడి జిల్లాల్లో చేపట్ట బోయే టూరిజం ప్రాజెక్టులపై సమీక్షించి తగిన సూచనలు చేశారు. విజయనగరం జిల్లా భోగా పురం మండల పరిధిలో నిర్మించబోయే ఒబెరా య్ హెూటల్, విశాఖపట్టణం జిల్లా భీమి లి మండల పరిధిలోని అన్నవరంలో నిర్మించబో యే మై ఫెయిర్స్ హెూటల్ నిర్మాణాలకు అవసర మైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేప ట్టాలని, నిర్ణీత సమయంలోగా ఆయా కంపెనీల కు భూమిని అందజేయాలని ఉమ్మడి జిల్లాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కనెక్టింగ్ రోడ్లను వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించా లని సూచించారు. గోస్తనీ నది నుంచి పైప్ లైన్ల ద్వారా ఆయా హెూటళ్ల తాగునీటి అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూసేకరణ ప్రక్రియ, ఇతర సాంకేతిక అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇతర అంశాల్లో ఆయా కంపెనీల యాజమాన్యాలకు నిబంధన లకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల అధికారు లు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని సూచించారు.అనంతరం విశాఖపట్టణం జిల్లా లో చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక శాఖ పరిధిలో ఉన్న భూముల క్రమబద్ధీకరణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్య త్తులో వినూత్న రీతిలో పర్యాటకులను ఆకర్షిం చే విధంగా ప్రాజెక్టులు చేపట్టాలని అధికారుల ను ఆదేశించారు. నగర పరిధిలోకి వచ్చే పర్యా టకులకు స్థానిక టూరిస్ట్ స్పాట్లు తెలిసేలా విరివిగా హెూర్డింగ్లు పెట్టాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూయిజ్, ఇతర విభిన్న టూరిజం ప్రాజెక్టుల గురించి అందరికీ అవగాహన కలిగే అధికార యంత్రాంగం వినూ త్న రీతిలో చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. పర్యాటకుల సంఖ్య పెరిగేలా, స్థానికంగా ఎక్కువ రోజులు గడిపేలా చర్యలు తీసుకో వాలన్నారు. హెూటళ్లలో ఆక్యుపెన్సీ పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షలో భాగంగా ఆర్కె బీచ్, రుషికొండ, మధురువాడ, భీమిలి, కాపులుప్పాడ, దబ్బంద, యెండాడ, యారాడ తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే ప్రాజెక్టులపై, భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పెషల్ సీఎస్ కు వివరించారు.

ఈ సమావేశంలో విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ తో పాటు, వీఎంఆర్డీఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ కె. మయూర్ అశోక్, విజయనగరం జేసీ సేతుమాధవన్, ఒబెరాయ్, మై ఫెయిర్స్ హెూటళ్ల ప్రతినిధులు శంకర్, మనోజ్, విజయనగరం ఆర్డీవో కీర్తి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, టూరిజం ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారిణి మాధవి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్యాంబాబు, వివిధ విభాగాల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కుష్టు వ్యాధి, టి బి నియంత్రణ అధికారిపర్యటన

- లోతుగడ్డ పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ
- డాక్టర్ ఎం.కిరణ్





**చింతపల్లి పెన్ పవర్ జూలై 02:-** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి %ఉ% జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్ టి బి నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లొతుగెడ్డని అకస్మికంగా సందర్శించి యున్నారు. పి. హెచ్. సి పరిధిలోని క్షయ వ్యాధితో బాదపడుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. క్షయ రోగుల చికిత్స రికార్డులను, మందులను తనిఖీ చేశారు. క్షయవ్యాధి రోగులకు వైద్య అధికారి పర్యవేక్షణలో చికిత్స అందించాలని మరియు వైద్య అధికారి ఆధ్వర్యంలో మందులు అందించాలని సూచించారు.

ప్రయోగశాలలో ఔషధ పంపిణీ మరియు పరీక్షలు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్ మరియు ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు మరియు ప్రతి కాంటాక్ట్ ను పరీక్షించి సరిగ్గా చికిత్స చేయాలి. మండల టి బి యూనిట్ లు గుర్తించిన క్షయ రోగులను సందర్శించి సకాలంలో మందులు పంపిణీ చేయాలని మరియు ఏవైనా సమస్యలు ఉంటే టి బి యూనిట్ యొక్క మెడికల్ ఆఫీసర్ తెలియజేయాలని సూచించారు.

ప్రతి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్)శిబిరాన్ని సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని సి హెచ్ ఓ మరియు ఆశ వర్కర్లు నమూనాలను సేకరించాలని కి సూచించారు.

ఈ కార్యక్రమంలో పి. హెచ్. సి వైద్యాధికారి డా. జానకి గారు, డా. శివప్రసాద్ ఫార్మసిస్ట్ సుధారాణి, చింతపల్లి టిబి యూనిట్ ప్రసాద్ మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు

## ముడసర్లోవ రిజర్వాయర్ నీటి సంరక్షణకు చర్యలు చేపడుతాం





జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 2:** కలుషితమవుతున్న ముడసర్లోవ రిజర్వాయర్ త్రాగునీరు పరిరక్షణకు చర్యలు చేపట్టనున్నామని ముడసర్లోవ రిజర్వాయర్ చుట్టూ ప్రహరీ నిర్మించడం జరిగిందని దానికి అనుగుణంగా ఇంజనీరింగ్ విభాగంతో మాట్లాడి గుర్తించిన ప్రాంతాలలో ఇనుప కంచె వేసేందుకు చర్యలు చేపడతామని వర్షాకాలం కావడంతో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కాలువలో పూడిక తీత పనులు కార్మికులతో చేపట్టామని జీవీఎంసీ జోన్ 2 జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి తెలియజేశారు.ఏ ఎం హెచ్ ఒ డాక్టర్ కిషోర్ కుమార్. పర్యవేక్షించారు.11వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ నమ్మి బంగారు బంగార్రాజు. చంద్రశేఖర్ వాటర్ వర్క్స్ సచివాలయ ఎమ్యూనిటీ సెక్రటరీలు జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## జీవిత ఖైదీలు పరివర్తనతో సమాజంలోకి వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం.





- తునిలో హెచ్. పి. సీ.ఎల్. పెట్రోల్ బంక్ ప్రారంభం
- రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత
- తుని శాసనసభ్యురాలు యనమల దివ్య

**పాయకరావుపేట పెన్ పవర్ జులై 3:** జీవిత ఖైదీలుగా జైల్లో ఉన్న వారు మంచి పరివర్తనతో సమాజంలోకి వెళ్లాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం అని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక సబ్ జైలు వద్ద నూతనంగా నిర్మించిన హెచ్పిసిఎల్ పెట్రోల్ బంక్ ను హెూం మంత్రి అనిత శాసనసభ్యురాలు యనమల దివ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిందని రాష్ట్రంలో ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా అధిక సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా ఏర్పాటు చేయవలసిన ఉందని దానికి కావలసిన నిధులు కావాలని పోలీస్ శాఖ తెలియజేసింది అన్నారు త్వరలోనే పూర్తిస్థాయిలో నిధులు కూడా కేటాయించి రాష్ట్రమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఏ తప్పు జరగకుండా చూసుకోవడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశం అని సందర్భంగా తెలియజేశారు ఇప్పటికే పెట్రోల్ బంకులు కాకినాడ జిల్లాలో నాలుగు బంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, సబ్ జైలు సిబ్బంది,నాయకులు యనమల రాజేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు,పేట మండల అధ్యక్షులు చెంచులు పద్దు, యాళ్ల వరహాలు, జూ రెడ్డి ప్రసాద్, మంజులూరి దుర్గాప్రసాద్, పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- భీమిలి ఎమ్మెల్యే గంటా





**భీమిలి, పెన్ పవర్ జూలై 02. :**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్ర మాన్ని బుధవారం భీమిలి మండలం అన్నవ రం, ఎర్రయ్యపాలెంలో ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి ఎమ్మెల్యే వివరించారు. పెన్షన్లు, తల్లికి వందనం, మత్స్య కార భరోసా.తదితర పథకాలు అందుతున్నా యా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నప్పటికీ తల్లికి వందనం ఇవ్వలేదని ఒక మహిళ ఫిర్యాదు చేయగా.. ఎందుకు ఇవ్వలేదో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో వంట పాత్రలను పంపిణీ చేశారు. భీమిలి నియోజకవర్గంలో మొత్తం 146 కేంద్రాలకు వంట సామాగ్రి అందిస్తున్నట్టు అధికారులు చెప్పారు. అంగన్వాడీలో సరఫరా చేస్తున్న చిక్కీ, ఖర్జూరం రుచి చూసి ఎమ్మెల్యే గంటా సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, చిన్న అప్పన్న, సరగడ అప్పారావు, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, పొట్నూరు రాము, బి.ఎల్లయ్య, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్లో కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూలై 02.** :విజయనగరం జిల్లాలో జూలై 5న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ జూలై 2న ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - ఈ నెల 5న జిల్లాలోని వివిధ న్యాయ స్థానాల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారం (రాజీ) అయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేప ట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదైన కేసుల్లో ఇరు వర్గాలు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఇతర కాంపౌండు కేసులను ముందుగా గుర్తించాల న్నారు. ఆయా కేసుల్లో ఇరు వర్గాలతో సంప్ర దించి, సమావేశాలు నిర్వహించి, వారు రాజీ అయ్యే విధంగా మానవతా దృక్పదంతో వ్యవ హరించాలన్నారు. ఇందుకుగాను పోలీసు స్టేష ను స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ రోజూ లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే కేసులను సంబంధిత అధికా రులను పర్యవేక్షించాలని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. కేసుల్లోని ఇరు వర్గాలపై ఒత్తిడి లేకుండా, సహకారాత్మక వాతావరణంలో రాజీ అయ్యేలా వారిని ప్రోత్సహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తే కేసులు త్వరగా, సానుకూలంగా రాజీ అయ్యే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎక్కు వ కేసులు లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం వలన న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. అదే విధంగా నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేయడం లో సంబంధిత పోలీసు అధికారులు చొరవ చూపాలన్నారు. వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందు కు ప్రత్యేక బృందాలు నియమించి, వారంట్లు ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఎగ్జిక్యూట్ అవ్వని నాన్ బెయిలబుల్ వారంట్ల లో వారికి ష్యూరిటీగా నిలిచిన వ్యక్తులను ఆయా కోర్టులో హాజరుపర్చాలని, వారిపై తదుపరి చర్యలు న్యాయ స్థానాలు తీసుకొనే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.



# అభివృద్ధిలో 87వ వార్డ్ను మొదటి స్థానంలో నిలబెడతా

శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం





**గాజువాక పె:న్ పవర్, జూలై 02** జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో కణితి రజకలవీధిలో సీసీ ఫ్లోరింగ్ మరియు వడ్లపూడిలో సామాజిక భవనం స్లాబ్ ఎక్స్టెన్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్తున్నామని, వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని దిన దిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో మన వార్డ్ ని అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలబెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు,బీజేపీ నాయకులు బోండా ఎల్లాజీ, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జీవీ రమణ, మురళి,పోతల కృష్ణ, బొడ్డేటి దేవుళ్ళు,ఆదినారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, సుందర్ సునీల్, కర్రి కృష్ణ, గ్రామ పెద్దలు కన్నంరెడ్డి తాతనాయుడు, కర్ణం వెంకటరావు, జెరరిపోతుల ఈశ్వరరావు, మింది గోవింద, జెరరిపోతుల అప్పారావు,దాసరి శ్రీను, దాసరి శివ,సేనాపతి సింహాచలం, నాయుడు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖకు న్యాయం జరగాలి :

కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూలై 02** :కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా విశాఖ వాసి పివిఎన్ మాధ వ్ నియమితులైనందుకు అభినందనలు తెలి యజేస్తునామని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియో జకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ వాసిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం కాకుండా కాపాడాలని, గనులు కేటాయించేలా చూడాలని, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, రైల్వే జోన్ పూర్తి చేసేలా కృషి చేయాలని ఆమె బీజేపీ నూతన అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కి విజ్ఞప్తి చేసారు.

## చింతపల్లి ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు





**చింతపల్లి పెన్ పవర్ జులై 2 :**చింతపల్లి ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు సూపరిండెంట్ తో చర్చించిఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి మరియు రోగులకు అందుతున్న సేవలు కోసం అడిగి తెలుసుకున్నారు స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉండటం వలన రోగులు తాకిడి ఎక్కువగా ఉండటం వలన మనకు ఈ బిల్డింగ్ సరిపోవడం లేదు మరియు రోగులకి సేవలందిస్తున్న డాక్టర్స్ కి కనీసం ఓపి చూడడానికి కూడా రూములు లేకపోవడం దారుణమని అలానే స్టాఫ్ కి డాక్టర్స్ కి చింతపల్లి గ్రామంలో సరైన ఇల్లు లేక కోటర్స్ లేక ఇబ్బంది పడుతున్నారు అని , రోగులకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఇద్దరు పేర్కొన్నారుఈ విషయాన్ని గౌరవ చైర్మన్ మన పాడేరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి మా వంతుప్రయత్నంచేస్తామనితెలిపారుఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ ఇంద్ర ప్రియాంక డాక్టర్ లావణ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు డెంగ్యూ నివారణపై ప్రతిజ్ఞ



**ములగాడ, పెన్ పవర్ , జూలై 02 :**జీవీఎంసీ జోన్ - 5బి మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీహరిపురం మహాత్మాగాంధీ వాణిజ్య సముదా యం సమీపంలో నిర్వహించిన జాతీయ డెం గ్యూ మాసోత్సవాలను స్థానిక మలేరియా ఇని స్పెక్టర్ డి రవికుమార్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డెంగ్యూ గురించి అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వంలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రి త్వ శాఖ చేపట్టిన జాతీయ డెంగ్యూ మాసోత్స వాలు ప్రతీ సంవత్సరం 'జులై ఒకటవ తేదీ నుండి జులై 31వ తేదీ వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల రోజులు తమ ప్రాంతంలో గల ఏడు వార్డులలోను వ్యాధి నివారణకు తీసుకున్న చర్యలు, విస్తృతంగా వ్యాపించకుండా నియంత్రించడానికి ప్రభుత్వ ప్రణాళిక గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డెంగ్యూ ఇన్ఫెక్షన్లు విపరీతంగా పెరిగాయని ప్రతీ సంవత్సరం 100-400 మిలియన్ల ఇన్ఫెక్షన్లు సంభవిస్తున్నా యన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది ఈ డెంగ్యూ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉన్నందున డెంగ్యూ లక్షణాలు సంకేతాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు.డెంగ్యూ అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి కావున ప్రజలు అక్కడ నిలిచిన నీటిని తొలగించి దోమల నివారణ మందులను వాడాలని సూచించారు. ఈ ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి నుండి తమను, ఇతరులను రక్షించుకోవడానికి ప్రతీ ఒక్కరూ సీజనల్ వ్యాధుల నివారణపై తగిన అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. డెంగ్యూ కాలానుగుణం గా ఉంటుందని వర్షాకాలంలో అంటే జూలై నుండి నవంబర్ నెల వరకు డెంగ్యూ మహమ్మా రి విజృంభిస్తుందన్నారు. ప్రజలు తమ పరిసరాలలో, ఇంటి లోపల, డాబాలపైన నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం డెంగ్యూ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్ వైజర్ డి శ్రీనివాసరావు ఇతర మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు 16 కొత్త బైకులు: ఎస్పీ తుహిన్ సిన్హా







**అనకాపల్లి, పెన్ పవర్,జూలై 2:** జిల్లాలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణను పటిష్టం చేసే లక్ష్యంతో అనకాపల్లి జిల్లా ట్రాఫిక్ పోలీసులకు 16 కొత్త మోటార్‌సైకిళ్లను కేటాయించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఈ బైకులను అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు.

రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి మంజూరైన ఈ వాహనాల్లో 15 టీవీఎస్ అపాచీ, ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్నాయి. ఈ బైక్‌లకు సైరన్‌లు, బ్లింకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రౌడ్ కంట్రోల్ టెక్నాలజీ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ఈ కొత్త బైకుల ద్వారా పోలీసులు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్‌లు జరిగిన ప్రదేశాలకు వేగంగా చేరుకోగలరు. ముఖ్యంగా, ఫోర్-వీలర్లు వెళ్లలేని ప్రాంతాల్లోనూ త్వరగా స్పందించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి" అని అన్నారు. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలను కూడా బలంగా చేపడతామని, ప్రజలు రోడ్డు నియమాలను పాటించి సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం. శ్రావణి, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న దాడి రత్నాకర్



**అనకాపల్లి, పెనపవర్, జులై 2:**తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గవరపాలెం దాడి వారి వీధి, కర్రి పెద్దయ్య వీధి, కర్రీ పైడి వీధి, రచ్చరాల, విజ్ఞాన సమితి వీధులలో ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాలనపట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, ఏడాదికి మూడు సిలిండర్లు వంటి పథకాలన్నీ అందుతున్నాయని తెలియజేశారు. ఇటువంటి పాలనకే తాము ఎల్లప్పుడూ ఓటు వేస్తామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం



స్టాప్ రిపోర్టర్.పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2: అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జూలై 4, 2025 (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు పాడేరు వి.ఆర్. ఫంక్షన్ హాల్‌లో అత్యవసర పార్టీ సమావేశం నిర్వహించబడుతుంది.ఈ సమావేశానికి పాడేరు శాసన సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షత వహించనున్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురుసల కన్నబాబు,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్,పార్లమెంట్ సభ్యురాలు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు మరియు మాజీ శాసన సభ్యులు పాల్గొననున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటిసి సభ్యులు, సర్పంచులు, సీనియర్ నాయకులు తప్పక హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ క్యాంప్ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం







**వర్క్ స్టాఫ్ ఆర్డర్ తో నిలిచిన పనులు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 2:**జీవీఎంసీ జోన్ 2 పరిధి 11వ వార్డు పార్వతీ నగర్ లో సుమారు 150 చదరపు గజాల స్థలంలో సెల్లార్ నిర్మాణం తో మూడుఅంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై 15 వ నెంబర్ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీని వివరణ కోరగా భవన నిర్మాణానికి ప్లాన్ ఉన్నదని శనివారం నిర్మాణం జరిగిందని వర్క్ స్టాప్ ఆర్డర్ తో పనులు నిలుపుదల చేశామని, వర్క్ ఆర్డర్ తెచ్చుకునే వరకు తీసుకుని వచ్చేవరకు పనులు ప్రారంభించవద్దని చేపట్టవద్దని నిర్మాణదారునికి తెలియజేసినట్లు ఆమె తెలిపారు.

నిర్మాణదారులు భవన నిర్మాణాలు తీసుకున్నా అనుమతులు వేరు నిర్మిస్తున్న నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉండడం, సెల్లార్ నిర్మాణం చేపట్టి అధికారులు వర్క్ స్టాపు ఆర్డర్ ఇవ్వడంతో ధ్వారాన్ని మూసివేశారు, మూడంతస్తుల నిర్మాణం భవన నిర్మాణానికి ఒకే ప్రవేశ ద్వారం ఉండడం, ఐదు లేక ఆరడుగుల ఇరుకు మార్గంలో బహులంతస్తు నిర్మాణం చేపట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు భవన నిర్మాణం పై పూర్తి విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# తూకాల్లో నిత్యం మోసపోతున్న వినియోగదారులు

**తూతూ మంత్రంగా తూనికలు కొలతల తనిఖీలు..!**

**పత్తాలేని తూనికలు, కొలతల శాఖ అధికారులు**

**దాడులకు దూరం.. మామూళ్లకు దగ్గర**

**అడ్డగోలుగా దోచేస్తున్న వ్యాపారులు**

**సిబ్బంది కొరతతో శాఖకు ఇబ్బందులు**




**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జులై, 2**

కాసుల దాహంతో వ్యాపారులు చేస్తున్న మోసం.. కండ్లు మూసుకొని నిద్ర నటిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వెరసి ఉమ్మడి గుంటూరు జిల్లాలో వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. నిత్యావసర వస్తువుల తూకాల్లో పట్టు తప్పుతున్నా, వ్యాపారుల మోసాలను నియంత్రించేందుకు చట్టాలున్న, ప్రజల్లో అవగాహన కొరవడడం అవరోధంగా మారింది. ఎవరికి వారే తమకెందుకు అనే ధోరణిలో ఉండటం వల్ల వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికారులకు మామూళ్ళ మత్తులో జోగుతుంటే వ్యాపారాలు ఇష్టారీతిన దోచుకుంటున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు కోరుతున్నారు. నిత్యం మనం ఎన్నో రకాల వస్తువులను కొనుగోలు చేస్తుంటాం. తూనిక లేదా కొలత విషయంలో ఏ విధమైన మోసానికి గురి కాకుండా నాణ్యమైన వస్తువులను పొందటం వినియోగదారులుగా మన హక్కు. కాని ఆ హక్కును సాధించుకోగలగటం అంత సులభమేమీ కాదు. ప్రస్తుత వ్యాపార విధానాలతో మనం ఎన్నో రకాలుగా మోసాలకు గురవుతూనే ఉన్నాం. వస్తువులపై ముద్రించిన ధర కంటే ఎక్కువ ధరను చాలా చోట్ల వ్యాపారులు వసూలు చేస్తూనే ఉన్నారు. కిలో అని కండ్ల ముందే తూచి, ఇచ్చిన కందిపప్పు వాస్తవానికి ఎనిమిది వందల గ్రాములే ఉంటోంది. జి.ఎస్.టి. పుణ్యమా అని బియ్యం బస్తా మీద 26 కేజీలు అని ముద్రించి 24 కేజీలను వినియోగదారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. పాలు లేదా నూనె కొలత విషయంలోనూ తరుగు సర్వసాధారణంగా ఉంటోంది. పెట్రోలు బంకుల్లో ఆపరేటర్ల హస్తలాఘవం వల్ల వాహనదారులు ఎంతో కొంత నష్టపోక తప్పటం లేదు. కేవలం కొనేటప్పుడే ఇలాంటి తరుగు ఉంటుందనుకొంటే పొరపాటే! రైతులు రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన ధాన్యాన్ని అమ్మేటప్పుడు 70కిలోల బస్తాకు దాదాపు ఆరేడు కిలోలు తూకంలో మోసాల కారణంగా నష్టపోతున్నారు. ఇలా తూనికలు-కొలతల్లో మోసాలవల్ల వినియోగదారులు తాము చెల్లించే డబ్బుకు తగిన విలువైన వస్తువును పొందలేక నష్టపోతున్నారు. కనుక ఈ విషయంలో వినియోగదారుల రక్షణ కోసం ప్రవేశపెట్టినదే తూనికలు-కొలతల చట్టం. గతంలో తూనికలు-కొలతలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా ఉండేవి. కొలతలకు ఒక ప్రాంతంలో మానికను ఉపయోగిస్తే మరొక ప్రాంతంలో శేరు'ను ఉపయోగించేవారు. అలాగే తూనికలు-కొలతలకు సంబంధించి మూర, సోల, గిద్ద, వీశె, సవాశేరు ఇలా వేర్వేరు కొలతలు వాడేవాళ్లు ఉండేవారు. దీనివల్ల వినియోగదారుల్లో వస్తువు పరిమాణం, విలువ విషయంలో కొంత అయోమయం ఉండేది. అయితే స్వాతంత్ర్యానంతరం దేశమంతటా ఒకే విధమైన తూనికలు-కొలతలను ఉపయోగించేలా నిర్ణీత ప్రమాణాలను రూపొందించారు. 1976వ సంవత్సరంలో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్టు ప్రవేశపెట్టారు. ప్యాక్ చేసి అమ్మే వస్తువులకు సంబంధించి స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ప్యాకేజ్ కామొడిటీస్) రూల్స్ను రూపొందించారు. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని ఒకే విధంగా అమలు చేసేందుకు వీలుగా 1985 లో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ఎన్ఫోర్స్మెంట్) యాక్ట్ను ప్రవేశపెట్టారు. తూనికలు-కొలతల చట్టాన్ని అమలుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ప్రతి రాష్ట్రంలో ఉన్నట్టే మన రాష్ట్రంలో కూడా లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ ప్రధానాధికారిగా ఈ విభాగం పని చేస్తోంది. రీజనల్ డిప్యూటీ కంట్రోలర్లు, అసిస్టెంట్ కంట్రోలర్స్, డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ లు, ఇన్ స్పెక్టర్లు ఈ శాఖలోని ప్రధాన అధికారులు.

**ఎవరికి ఫిర్యాదు చేయాలి?..**

తూనికలు-కొలతల విషయంలో మోసపోయినట్లు భావించినప్పుడు స్థానిక లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేయవచ్చు. లేదా కంట్రోలర్కు ఫిర్యాదు చేయవచ్చు. లీగల్ మెట్రాలజీ గ్రీవియన్స్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేయవచ్చు. వ్యాపారి మోసగిస్తున్నట్టు నిరూపణయితే వ్యాపారికి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 1985 లలో 1986లో చేసిన సవరణల వల్ల వినియోగదారులు, గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాలు నేరుగా కోర్టుల్లో కేసులు దాఖలు చేసే అవకాశం లభించింది. సవరణలకు ముందు ఈ అధికారం కేవలం తూనికలు-కోలతల అధికారులకు మాత్రమే ఉండేది. వినియోగదారుల రక్షణ చట్టం అమలులో భాగంగా ఏర్పాటైన జిల్లా వినిగదారుల కమిషన్, రాష్ట్ర కమిషన్, జాతీయ కమిషన్లలో కేసు దాఖలు చేసి నష్టపరిహారం పొందవచ్చు.

# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# తొలి అడుగుతో వెల్దుర్తిలో వైసిపి ఖాళీ..!

**- ఎంపీపీ సంజీవ్ రెడ్డి వైసీపీకి గుడ్ బై..! -అదే బాటలో ముగ్గురు ఎంపీటీసీ, మాజీలు..!**

**- గంపగుత్తగా టీడీపీలో చేరిన 100 కుటుంబాలు**



**వెల్దుర్తి: జులై 02 ( పెన్ పవర్ న్యూస్ )**

మండల పరిధిలో శిరిగిరిపాడు గ్రామంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో బుధవారం ప్రారంభించిన "సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం ప్రజల హర్షధ్వానాల నడుమ సంబరంగా సాగింది. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అప్రతిహతంగా జరుగుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఆకర్షితులైన మండల వైసీపీ నాయకులు పెద్దఎత్తున టీడీపీలోకి క్యూ కట్టారు. వెల్దుర్తి మండల వైసీపీ సీనియర్ నాయకులు, ప్రస్తుత మండల పరిషత్ అధ్యక్షులు అలుగుమల్లి సంజీవ్ రెడ్డి, గంగలకుంట ఎంపీటీసీ దాసరి చిన శ్రీనివాసరావు, వెల్దుర్తి ఎంపీటీసీ రాయనూతల లక్ష్మీ, శిరిగిపాడు -2 ఎంపీటీసీ రమావత్ బోడిబాయి, శిరిగిరిపాడు హాస్పటల్ చైర్మన్ దిర్శినాల హనిమిరెడ్డి, గంగలకుంట మాజీ సర్పంచ్ వెంకటరామయ్య, మాజీ ఎంపీటీసీ గండూరి వెంకటమ్మలతో పాటు పెద్ద సంఖ్యలో వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు మండలంలోని పలు గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సానుభూతిపరులైన దాదాపు 100 కుటుంబాలకు పైగా టీడీపీ కండువా కప్పుకున్నారు. పార్టీలో వస్తున్న వారికి ఎమ్మెల్యే జూలకంటి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.

**ప్రేమతో ఆహ్వానిస్తున్నాం.. బెదింపులతో కాదు..!**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమమే హద్దుగా పెట్టుకుని పనిచేస్తున్న విధానాలు మెచ్చి వైసీపీ నాయకులు ఆ పార్టీని వదిలి టీడీపీలోకి వస్తున్నారని ఆయన చెప్పారు. వైసీపీ వీడుతున్న నాయకులను ఎటువంటి ప్రలోభాలకు గురిచేయడం కానీ.., భయభ్రాంతులకు గురిచేడయం కానీ లేదన్నారు. ఎంతో ఉత్సహాభరిత వాతావరణంలో మాత్రమే టీడీపీలోకి వస్తున్నారని గతంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన రాజకీయాలను ఉద్దేశించి ఆయన విమర్శించారు. ఐదేళ్ల కాలంలో పిన్నెల్లి సోదర్లు టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి మరి కండువా మార్పిడి రాజకీయాలకు తెర తీశారని గుర్తు చేశారు. చంద్రబాబు దార్శనికతతో మాచర్ల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పాలన, రాజకీయాలు నడుస్తుంటే పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేయ్యాలని మాజీ ఎమ్మెల్యే ప్రయత్నాలు సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న హామీల అమలు చేయడం లో మిన్న

**సుపరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ది కొత్త బెంచ్ మార్క్**

**67 లక్షల మందికి తల్లికి వందనం**

**64 లక్షల మందికి భద్రతా పెన్షన్లు**

**అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా పక్క రాష్ట్రాలతో పోటీ**

**వైసీపీకి ఇచ్చిన ఒక్క అవకాశంతో పాతికేళ్లు వెనక్కి**

**- విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్**







**పెన్ పవర్ ,జులై 2, అద్దంకి**

రాష్ట్ర ప్రభుత్వం అప్పుల బాధలో కూరుకున్నప్పటికీ వాగ్దానం చేసిన హామీలను ప్రథమ స్థానం ఉన్నదని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో కొత్త బెంచ్ మార్క్ సెట్ చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన బల్లికురవలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో 16 తోపుడు బళ్లు చిరు వ్యాపారులకు, 8 ట్రై స్కూటీలను దివ్యాంగులైన లబ్ధిదారులకు అంద జేశారు. ఆ తరువాత ఎస్సీ, బీసీ కాలనీలతో పాటు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో అందించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో చిన్ని చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**దేశంలో ఎక్కడా లేని విధంగా సుపరిపాలన**

సుపరిపాలనకు సంబంధించి సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ కొత్త బెంచ్ మార్క్ సృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా వేల కోట్ల రూపాయిలను సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో రాష్ట్రంలోని 67 లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 15,000 రూపాయలు చొప్పున తల్లికి వందనం అందించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి పథకం అందేదని చెప్పారు. అదే విధంగా సామాజిక భద్రతా పెన్షన్ల విషయంలోనూ ఏ రాష్ట్రంలో లేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 34,000 కోట్ల రూపాయలు వెచ్చించి పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వెయ్యి రూపాయిలు పెంచడానికి గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే 3 వేల పెన్షన్ ను 4 వేల రూపాయలు చేయడంతో పాటు దివ్యాంగులకు 10 వేలు ఇస్తున్నామని తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు 15,000 రూపాయలు అందిస్తున్నామన్నారు. దీపం పథకం కింద అర్హులకు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే ఇప్పటి వరకు సుమారు 50 కోట్లతో రోడ్లు నిర్మించినట్లు వెల్లడించిన మంత్రి గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లతో పాటు తారు రోడ్లు కూడా నిర్మించామన్నారు.

**గత ప్రభుత్వ వేధింపులతో పెట్టుబడిదారుల పరారయ్యారు**

ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వ చర్యలతో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 25 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. గత ప్రభుత్వ వేధింపులతో ఎందరో పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి పారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపి తిరిగి పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెట్టుబడిదారుల్లో మరలా నమ్మకం కలిగించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా యువనేత లోకేష్ అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వ్యాపారవేత్తలకు రాయలసీమ, అనంతపురం వంటి జిల్లాలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.



పెట్టుబడిదారులకు పూర్తి భరోసా కల్పిస్తామని చెప్పారు. దీనితో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో పోటీ పడే విధంగా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి వివరించారు. లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి 16,300 టీచర్ పోస్టులను కూడా భర్తీ చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు 20 లక్షల ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు కూడా అవసరం అయిన అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ఓటమి ప్రభుత్వం పని చేస్తుంది**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. పథకాల అమలు, ప్రజల సంతృప్త స్థాయిలకు సంబంధించి అధికారులు కీలకంగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ కుదేలైనా ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ తో పాటు మిగిలిన పథకాలనూ త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ క్షేత్ర స్థాయి వరకు పథకాలు అమలయ్యేలా సంక్షేమ ఫలాలు అందేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ప్రజలకు సహకరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగయ్య మృతిపై అనుమానాలు.. భార్య ‘సంచలన’ ఆరోపణలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ కార్యకర్త సింగయ్య మరణంపై తమకు అనుమానాలు ఉన్నట్లు ఆయన భార్య లూర్దు మేరి తెలిపారు. చిన్న చిన్న గాయాలకే ఆయన మరణించాడని తాము భావించడం లేదని, అంబులెన్స్ లో ఏదో జరిగిందని సందేహం వ్యక్తం చేశారు. పోలీసులు, ప్రభుత్వం నుంచి ఈ కేసుపై తమపై తీవ్ర ఒత్తిడి ఉందని ఆమె ఆరోపించారు. సుమారు 50 మంది లోకేశ్ అనుచరులు తమ ఇంటికి వచ్చి బెదిరించారని, తాము చెప్పినట్లు చెప్పాలని ఒత్తిడి చేశారని ఆమె పేర్కొన్నారు. మేము కూడా మీ కులస్థులమేనంటూ కాగితాలపై ఏదో రాసి తమపై ఒత్తిడి చేసినట్లు సంచలన ఆరోపణలు చేశారు లూర్దా మేరి.గత నెల 18న మాజీ సీఎం జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ కార్యకర్త సింగయ్య మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి జగన్ కాన్వాయ్ కాదని ఒకసారి, ఆయన కాన్వాయ్ లోని ప్రైవేటు కారు అంటూ మరోసారి పోలీసులు ప్రకటనలు చేశారు. పర్యటన ముగిసిన రెండు రోజులుకు మాజీ సీఎం జగన్ కారు కిందే సింగయ్య పడిపోయిన దృశ్యాలతో వీడియో విడుదల చేశారు. దీంతో ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగింది.సుమారు 15 రోజులపాటు ఈ వివాదం కొనసాగగా, పోలీసులు ప్రమాదానికి కారణమైన జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిపై కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ప్రమాద సమయంలో కారులోనే ఉన్న మాజీ సీఎం జగన్ తోపాటు మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజిని, మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, జగన్ పీఏ కేఎన్ఆర్ ను కూడా నిందితుల జాబితాలో చేర్చారు. దీనిపై మాజీ సీఎంతో సహా మిగిలిన నిందితులు హైకోర్టును ఆశ్రయించి తదుపరి చర్యలు తీసుకోకుండా ఉపశమనం పొందారు.ఈ పరిస్థితుల్లో సింగయ్య మరణంపై తమకు అనుమానాలు ఉన్నాయని ఆయన భార్య లూర్దామేరి ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అంతేకాకుండా తమపై టీడీపీ యువనేత లోకేశ్ అనుచరులు ఒత్తిడి చేశారని ఆమె చెబుతున్నారు. తమను మాజీ సీఎం జగన్ మాత్రమే ఆదుకున్నారని ఆమె వ్యాఖ్యానించారు. దీంతో ఈ వివాదం మలుపు తిరిగినట్లు భావిస్తున్నారు.

# లేటెస్ట్ అప్ డేట్.. వంశీ సేఫ్.. ఇక, ఇంటికే!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి అన్ని వైపుల నుంచి ఊరట లభించింది. నాలుగు కేసులు దాఖలు కాగా.. వాటన్నింటికీ బెయిల్ లభించింది. అయితే.. మూడో కేసులో అంటే.. గన్నవరంలో మైనింగ్ అక్రమాలకు పాల్పడ్డారని నమోదైన కేసులో స్థానిక కోర్టు బెయిల్ ఇచ్చినా.. ప్రభుత్వం మాత్రం దీనిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు గతంలో హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేసేందుకు నిరాకరించింది. అదేవిధంగా ఈ కేసులోనే సీతామహాలక్ష్మి అనే మహిళ కూడా ఇంప్లీడ్ అయ్యారు. తన స్థలాన్ని వంశీ అను చరులు కబ్జా చేశారని ఆమె కేసు పెట్టారు. దీనిపై గన్నవరం పోలీసులు.. కేసు కట్టారు. అయితే.. దీనిని క్రిమినల్ కేసుగా పేర్కొన్నారు. దీనిలోనూ బెయిల్ వచ్చింది. అయితే.. ఈ బెయిల్ను రద్దు చేయాలని కోరుతూ.. సీతామహాలక్ష్మి కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపైనా విచారణ చేసిన కోర్టు.. అసలు సివిల్ కేసులో పోలీసులకు పనేంటని ప్రశ్నించింది.అంతేకాదు.. సివిల్ కేసును క్రిమినల్ కేసుగా మార్చే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో వంశీ బెయిల్‌ను రద్దు చేయడానికి నిరాకరించింది. ఇలా.. మొత్తంగా అన్ని కేసుల్లోనూ వల్లభ నేనికిబెయిల్ లభించింది. దీంతో ఆయనను బుధవారం జైలు నుంచి పంపించనున్నారు. ఇదిలావుంటే.. గన్నవరంలో సంబరాలు చేసేందుకు కార్యకర్తలు ఏ ర్పాట్లు చేస్తున్నారు. అయితే.. వీటిని పోలీసులు అడ్డుకున్నారు. ఎ లాంటి సంబరాలకు అనుమతులు లేవని పేర్కొన్నారు.

# తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాలు మరోసారి వాడివేడిగా మారాయి. ముఖ్యంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆయన చేసిన ఆరోపణలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### చంద్రబాబు కోవర్టుల పాత్రపై ఆరోపణలు

ప్రాజెక్టుల వెనుక చంద్రబాబు కోవర్టుల పాత్ర ఉందని అనిరుధ్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. “బనకచర్ల విషయంలో ఒక ఎమ్మెల్యేగా నేను ఓ సూచన చేస్తున్నాను. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్న లెటర్లు రాసుడు కాదు. అసలు విషయం ఏమిటంటే.. చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారు. వారే ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టులు చూస్తున్నారు” అంటూ మండిపడ్డారు.

ఈ కోవర్టులకు కరెంట్ కనెక్షన్, నీటి కనెక్షన్ కట్ చేయాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఆయన సూచించారు. “వాళ్లే చంద్రబాబుని కలిసి బనకచర్ల ప్రాజెక్టు పై స్టే తెప్పిస్తారు. మంచిగా మాట్లాడితే ఆంధ్రవాళ్లు వినరు” అని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

### రాజకీయ దుమారం, భిన్నాభిప్రాయాలు

ఇటీవలి కాలంలో తెలంగాణలో పాలన, ప్రాజెక్టుల అమలులో అనేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు వివాదానికి దారితీసే అవకాశం ఉంది. గతంలో కూడా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులపై రాజకీయ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, తాజా వ్యాఖ్యలు కొత్త దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా పంచుకోబడుతూ భిన్నాభిప్రాయాలకు తావిస్తున్నాయి. తెలంగాణ–ఆంధ్ర సంబంధాల విషయంలో మరోసారి ఉత్కంఠ పరిస్థితులు నెలకొనవచ్చున్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది.

### ప్రభుత్వ స్పందనపై డిమాండ్లు

మొత్తానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అధికారిక స్థాయిలోనూ, విపక్షాల స్థాయిలోనూ స్పందన కోరుకుంటున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం ప్రగతివంతమైన క్లారిటీ ఇవ్వాలన్న డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిరుగుతాయో చూడాలి.

# 2029 ఎన్నికలు : సీబీఎన్ Vs జగన్.. AI చెబుతుంది ఇదే..





**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ఎన్నికలు ముగిసి ఏడాది మాత్రమే అయింది. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. అయితే జమిలి ఎన్నికల ప్రచారంతో ఎన్నికలు ముందుగా జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన ఆయన తన ఓటమికి ఈవీఎం గోల్ మాల్ అంటూ ఆరోపిస్తున్నారు. సుమారు 40 శాతం ఓటు బ్యాంకు ఉన్న వైసీపీకి కేవలం 11 సీట్లు రావడంపై జగన్, ఆయన పార్టీ నేతలు ఇప్పటికీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో 2029 ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారం చేపట్టాలని ఇప్పటి నుంచే ప్రణాళిక రచిస్తున్నారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు అధికార కూటమి కూడా ప్రతిపక్షానికి 11 సీట్లు మాత్రమే వచ్చాయని అజాగ్రత్తగా ఉండొద్దని తన ఎమ్మెల్యేలను నిరంతరం అప్రమత్తం చేస్తూనే ఉంది. వచ్చే ఎన్నికలలో వరుసగా గెలిచి అధికారాన్ని సుస్థిరం చేసుకునేలా వ్యూహాలు రచిస్తోంది. ఇటీవల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, ఆ తర్వాత టీడీపీ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ 2029పై విస్పష్ట సంకేతాలు పంపారు. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వచ్చే ఎన్నికల నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మధ్య పోటీ ఎలా ఉంటుందన్న ప్రశ్నకు ఆసక్తికర విశ్లేషణ తెలియజేసింది. 2024 ఎన్నికల్లో మూడు పార్టీల కూటమి ద్వారా సుమారు 55 శాతం ఓటు బ్యాంకు సాధించి ఘన విజయం సాధించింది. ఇందులో టీడీపీకి సొంతంగా 45.6 శాతం ఓటు షేరు సాధించింది. ఈ ప్రజామద్దతు నిలుపుకుని 2029 ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారని ఏఐ తెలియజేసింది. అంతేకాకుండా తమ అధికారాన్ని నిలుపుకునేందుకు మూడు పార్టీల కూటమి బలంగా ఉండాలని కోరుకుంటున్నారని, డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి సాధిస్తున్నామని ప్రచారం చేస్తున్నారని తెలిపింది. ముఖ్యంగా కేంద్రీకృత అభివృద్ధి అజెండాతోనే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఏఐ విశ్లేషించింది. అదేసమయంలో ప్రతిపక్ష నేత జగన్ ఎస్సీ, ఎస్టీలతోపాటు తనకు ఉన్న 40 శాతం ఓటు బ్యాంకును నిలుపుకుని ఇతర వర్గాలను ఆకట్టుకునేలా ప్రణాళిక బద్ధంగా నడుస్తున్నారని ఏఐ తెలిపింది. 2029 ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తానన్న నమ్మకంతో ఉన్న జగన్ ముందుగా పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేసేలా అడుగులు వేస్తున్నారని అంచనా వేసింది. ఇక ఇరువురు నేతల బలాబలాలు, బలహీనతలపైనా ఏఐ ఆసక్తికర విశ్లేషణ తెలియజేసింది. 2024 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై కొంత వ్యతిరేకత కనిపిస్తున్నా పట్టణ మధ్య తరగతి, అగ్రవర్ణాలు, ఓబీసీల మద్దతు చెక్కుచెదరలేదని అంచనా వేసింది. అదేవిధంగా కూటమి పాలన ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన, సంక్షేమ పథకాలు ద్వారా గ్రామీణ పేదలు, ఎస్సీ, ఎస్టీలను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పింది. కూటమి భాగస్వామ్య పక్షాలు బీజేపీ, జనసేనతో సమన్వయం కొనసాగించడం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును బలానికి కారణంగా చెబుతోంది. అదే సమయంలో వైసీపీలో జగన్ నాయకత్వంపై కేడర్ కు పూర్తి విశ్వాసం ఉండటం ఆయనకు బలం చేకూర్చుతోందని ఏఐ విశ్లేషించింది. అభివృద్ధి, పెట్టుబడుల సాధన, కొత్త ఉద్యోగాల సృష్టి వంటి అంశాలను ఎన్నికల ప్రచార అస్త్రాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వాడుకునే అవకాశాలు ఉన్నాయని చెబుతున్న ఏఐ .. అదే విషయంలో జగన్ మాత్రం తనకు ఉన్న గ్రామీణ మద్దతుదారులు,

ఎస్సీ, ఎస్టీ ఓటు బ్యాంకుపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నారని తెలిపింది. అదేవిధంగా టీడీపీ పట్టణ పార్టీగా.. వైసీపీ గ్రామీణ పార్టీగా అభివర్ణించింది. మంచి వాగ్దాటి, గ్యారెంటీ హామీల అమలు, భాగస్వామ్య పక్షాలతో సంయుక్త పోరాటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతుండగా, జగన్ గ్రామ స్థాయి నుంచి పార్టీని పునః నిర్మించుకోడానికి జిల్లాల పర్యటనలు, పాదయాత్ర వంటి కార్యక్రమాలతో పార్టీని 2029 ఎన్నికలకు సిద్ధం చేయాలని చూస్తున్నారని ఏఐ విశ్లేషించింది.

# నిన్న ‘మే డే’ కాల్, నేడు ‘డోంట్ సింక్’ అలర్ట్... ఇది ఎందుకో తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంతో ప్రపంచం మొత్తం ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న వారు 241 మంది, బయట పౌరులు 19 మంది మరణించారు. ఆ విమానం ప్రమాదానికి గురయ్యే సెకన్ల ముందు పైలెట్ల నుంచి ఏటీసీకి “మే డే” కాల్ వచ్చిన సంగతి తెలిసిందే.దీంతో... ఏమిటీ మే డే కాల్ అనే చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఇది విమానంలో సమస్య ఎదురైనప్పుడు పైలెట్ల నుంచి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కు వచ్చే కాల్. అయితే... ఆ ప్రమాదం జరిగిన 38 గంటల్లోనే మరో ఎయిరిండియా విమానం టెన్షన్ పెట్టింది. ఇందులో భాగంగా... జూన్ 14 తెల్లవారుజామున ఢిల్లీ నుండి బయలుదేరి వియన్నాకు వెళ్తున్న బోయింగ్ 777 విమానం స్టాల్ హెచ్చరికను అందుకుంది.అవును... జూన్ 14 తెల్లవారుజామున ఢిల్లీ నుండి బయలుదేరి వియన్నా విమానం ఒక్కసారిగా 900 అడుగుల మేర కిందికి దిగిపోయింది. దీంతో... విమానంలోని ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. ఆ సమయంలో... గ్రౌండ్ ప్రాక్సిమిటీ వార్నింగ్ సిస్టమ్స్ (జీ.పీ.డబ్ల్యూ.ఎస్) నుంచి వార్నింగ్ సిగ్నల్ వెలువడింది.. అదే... “డోంట్ సింక్”! ఆ అలర్ట్ ఏమిటనేది ఇప్పుడు చూద్దాం..!విమానం ల్యాండింగ్ సమయంలో లేదా భూమికి దగ్గరగా ఉన్నప్పుడల్లా మోడ్ – 1 హెచ్చరిస్తుంది. ఈ క్రమంలో వెలువడే ప్రారంభ హెచ్చరిక “సింక్ రేట్” (విమానం ఎత్తును కోల్పోయే రేటు) కాగా... విమానం పర్వతం పైకి లేదా నిటారుగా ఉన్న ప్రదేశాల మీదుగా ఎగురుతుంటే, అప్పుడు గ్రౌండ్ క్లియరెన్స్ వేగంగా తగ్గుతుంటే.. మోడ్ – 2 “పుల్ అప్” అని హెచ్చరిక జారీ అవుతుంది.ఇక... టేకాఫ్ తర్వాత పైలెట్ లు సానుకూల ఆరోహణ రేటును నిర్వహించడానికి మోడ్ – 3 సహాయ పడుతుంది. ఇందులో భాగంగా... విమానం 1,000 అడుగులకు చేరుకున్న తర్వాత.. ఒక్కసారిగా ఎత్తు దిగడం ప్రారంభిస్తే సిస్టమ్ “డోంట్ సింక్” అనే హెచ్చరికను వినిపిస్తుంది. అదేవిధంగా... ల్యాండింగ్ గేర్ లేదా ఫ్లాప్ లు ల్యాండింగ్ కోసం సరిగ్గా కాన్ఫిగర్ చేయకపోతే మోడ్ – 4 హెచ్చరిస్తుంది.అంటే... విమానం చాలా వేగంగా కిందకు దిగుతున్నప్పుడు, ముఖ్యంగా భూమిని సమీపిస్తున్నప్పుడు లేదా భూమికి దగ్గరగా ఉన్నప్పుడు గ్రౌండ్ ప్రాక్సిమిటీ వార్నింగ్ సిస్టమ్ (జీ.పీ.డబ్ల్యూ.ఎస్) ద్వారా “డోంట్ సింక్” (మునిగిపోవద్దు) హెచ్చరికలు జారీ చేయబడతాయి. ఈ హెచ్చరికలు పైలట్ లకు ప్రమాదకరమైన పరిస్థితులను నివారించడానికి సహాయపడతాయి.కాగా... అత్యవసర ప్రమాద పరిస్థితిని ఎదుర్కొంటున్నామనే విషయాన్ని రేడియో కమ్యునికేషన్ ద్వారా సమీపంలోని ఏటీసీ కి తెలియజేయడానికి చేసేదాన్ని మేడే కాల్ అంటారనే సంగతి తెలిసిందే. అంటే... తాము ఆపదలో ఉన్నామని, తక్షణమే సాయం కావాలని విజ్ఞప్తి చేయడం అన్నమాట. ఎమర్జెన్సీ సమయాల్లో పైలెట్లు ‘మేడే’ అనే పదాన్ని మూడు సార్లు చెబుతారు!

# జగన్ నెల్లూరు పర్యటన రద్దు.. కారణం అదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. 3వ తేదీ గురువారం జగన్ నెల్లూరు పర్యటనకు ముందుగా షెడ్యూల్ ఖరారైంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్రమ మైనింగు కేసులో అరెస్టు అయిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించాలని భావించారు. అయితే హెలీపాడ్ ఎంపిక విషయంలో వైసీపీ, పోలీసులకు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో జగన్ పర్యటన వాయిదా వేసుకున్నారు.

నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండులో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖత్ అయ్యేందుకు జగన్ అనుమతి కోరారు. దీనికోసం జైలుకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో హెలిపాడ్ ఏర్పాటుకు అక్కడి నుంచి ర్యాలీగా జైలుకు వచ్చేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. అయితే వైసీపీ వినతిని పరిశీలించిన పోలీసులు జగన్ వచ్చే హెలికాప్టర్ కోసం సెంట్రల్ జైలు సమీపంలో హెలిపాడ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అయితే అక్కడ హెలిపాడ్ ఏర్పాటు చేయడం వల్ల జగన్ ప్రజలను కలిసే అవకాశం ఉండదని భావించిన వైసీపీ పోలీసుల ప్రతిపాదనను తిరస్కరించింది. అంతేకాకుండా హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయని, తుప్పలు ఎక్కువగా ఉండటం, రోడ్డు వసతి లేకపోవడంతో పోలీసులు సూచించిన చోట హెలిపాడ్ నిర్మాణం సాధ్యం కాదని వైసీపీ చెబుతోంది. దీనిపై కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తోంది. జగన్ పర్యటనను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసుల ద్వారా ప్రయత్నాలు చేస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది.

తాము అధికారంలో ఉండగా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటనలు అడ్డుకున్నామా? అంటూ ప్రశ్నిస్తోంది. అయితే గత నెల 18న జగన్ పల్నాడు పర్యటనకు వెళ్లిన సమయంలో ముగ్గురు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలను దృష్టిలో పెట్టుకుని జగన్ పర్యటన ప్రశాంతంగా ముగిసేలా జైలుకు సమీపంలోనే హెలిపాడ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో జగన్ నెల్లూరు పర్యటన మరోమారు అధికార, విపక్షాల మధ్య వాడివేడి మాటల యుద్ధానికి తెరలేపింది.

# బ్యాలన్స్ అదిరింది.. బ్యాటింగ్ డెప్త్ పెరిగింది: రెండో టెస్టుకు టీమిండియా ఆర్డర్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో బుధవారం (జూలై 2) ప్రారంభమైన తొలి టెస్టులో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. ఈ మార్పులు భారత జట్టు సమతుల్యంగా ఉండేలా చేశాయి. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి, స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ తుది జట్టులో స్థానం సంపాదించారు. వర్క్ లోడ్ కారణంగా బుమ్రాకు ఈ మ్యాచ్ లో రెస్ట్ ఇచ్చారు. శార్దూల్ ఠాకూర్, సాయి సుదర్శన్ లపై వేటు పడింది. బర్మింగ్‌హామ్ వేదికగా ఎడ్జ్ బాస్టన్ స్టేడియంలో టీమిండియా చేసిన ఈ మూడు మార్పులు కలిసి వచ్చేవే. టీమిండియా ప్లేయింగ్ 11 లోకి వచ్చిన ముగ్గురు కూడా బ్యాటింగ్ తో పాటు బౌలింగ్ చేయగలరు.నితీష్ కుమార్ కు ఆస్ట్రేలియాలో సెంచరీ చేసిన రికార్డ్ ఉంది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్వదేశంలో కీలక ఇన్నింగ్స్ లు ఆడి ఆకట్టుకున్నాడు. ఆకాష్ దీప్ సైతం చివర్లో బ్యాట్ ఝుళిపించగలడు. 9 వ స్థానం వరకు టీమిండియా బ్యాటింగ్ డెప్త్ బాగుంది. సాయి సుదర్శన్ స్థానంలో కరుణ్ నాయర్ రెండో టెస్టులో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. టాపార్డర్ లో బ్యాటింగ్ చేయగలిగే కరుణ్.. తనను తాను నిరూపించుకోవడానికి ఇది చక్కటి అవకాశం. 6, 7, 8 స్థానాల్లో నితీష్, జడేజా, సుందర్ బ్యాటింగ్ వలన బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా కనిపిస్తుంది. అదే సమయంలో జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు.

లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టు రెండు ఇన్నింగ్స్ ల్లో భారత లోయర్ ఆర్డర్ విఫలమైంది. తొలి ఇన్నింగ్స్ లో చివరి 41 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. ఇక రెండో ఇన్నింగ్స్ లోనూ అదే పరిస్థితి. చివరి 31 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. తొలి ఇన్నింగ్స్ లో 600 పరుగులు భావించినా కనీసం 500 పరుగులు కూడా మన జట్టు చేయలేకపోయింది. రెండో ఇన్నింగ్స్ లో 450 పరుగుల ఆధిక్యం ఖాయమనుకుంటే అనూహ్యంగా కుప్పకూలారు. శార్దూల్ ఠాకూర్, కరుణ్ నాయర్, జడేజా కనీస స్థాయిలో బ్యాటింగ్ చేయలేకపోయారు. భారత పరాజయానికి ఇదే ప్రధాన కారణం. సెకండ్ టెస్టులో టీమిండియాకు ఆ సమస్య లేనట్టు కనిపిస్తుంది.

# జైశ్వాల్ హాఫ్ సెంచరీ.. తొలి సెషన్‌లో రెండు వికెట్లు కోల్పోయిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఎడ్జ్ బాస్టన్ టెస్టులో టీమిండియా మొదటి రోజు తొలి సెషన్ లో రాణించింది. ఓపెనర్ రాహుల్ విఫలమైనా.. కరుణ్ నాయర్, జైశ్వాల్ భాగస్వామ్యంతో భారత్ తొలి ఈ సెషన్ లో కోలుకుంది. జైస్వాల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. ఇంగ్లాండ్ రెండు కీలక వికెట్లు తీసి పర్వాలేదనిపించింది. దీంతో తొలి రోజు లంచ్ సమయానికి టీమిండియా 25 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. క్రీజ్ లో జైశ్వాల్ (62), కెప్టెన్ శుభమాన్ గిల్(1) ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో వోక్స్, కార్స్ తలో వికెట్ తీసుకున్నారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఇన్నింగ్స్ ను ఆచితూచి ఆరంభించింది. జైశ్వాల్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడితే.. మరో ఎండ్ లో రాహుల్ పూర్తిగా డిఫెన్స్ కే పరిమితమయ్యాడు. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులు చేయనీయకుండా చేశారు. క్రీజ్ లో ఉన్నంత సేపు ఇబ్బంది పడిన రాహుల్ వోక్స్ చేతికి చిక్కాడు. 26 బంతుల్లో 2 పరుగులు చేసిన రాహుల్ వోక్స్ ఇన్ స్వింగ్ కు క్లీన్ బౌల్డయ్యాడు. ఈ దశలో కరుణ్, జైశ్వాల్ జట్టును ముందకు తీసుకెళ్లారు. ఇద్దరూ ఎలాంటి అనవసర షాట్స్ కు పోకుండా జాగ్రత్తగా ఆడారు. ముఖ్యంగా కరుణ్ నాయర్ ఇంగ్లాండ్ బౌలర్లపై ఎటాకింగ్ షాట్స్ ఆడుతూ ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ క్రమంలో జైశ్వాల్ తన హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. రెండో వికెట్ కు 80 పరుగులు జోడించిన తర్వాత వీరి జోడీని కార్స్ విడగొట్టాడు. 31 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద కరుణ్ నాయర్.. కార్స్ బౌలింగ్ లో స్లిప్ లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. గిల్ తో కలిసి జైశ్వాల్ లంచ్ వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు.

# వారం రోజులు రెస్ట్ ఇచ్చి పక్కన పెట్టారు.. టీమిండియాపై రవిశాస్త్రి ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు అనుకున్నట్టుగానే తుది జట్టులో స్థానం దక్కలేదు. ముందు నుంచి అనుకున్న ప్రకారం వర్క్ లోడ్ కారణంగా బుమ్రాకు రెండో రెస్ట్ లో రెస్ట్ ఇచ్చారు. బుమ్రా స్థానంలో ఫాస్ట్ బౌలర్ ఆకాష్ దీప్ కు స్థానం దక్కింది. పని భారం కారణంగా సిరీస్‌కు ముందే బుమ్రా సిరీస్?లోని ఏవైనా మూడు మ్యాచులు మాత్రమే ఆడుతాడని.. మిగిలిన రెండు మ్యాచ్ ల్లో అతడి సేవలు కోల్పోతామని గిల్ రెండో టెస్టుకు ముందు క్లారిటీ ఇచ్చాడు. మ్యాచ్ కు ముందు వరకు రెండో టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది. టాస్ తర్వాత గిల్ మాట్లాడుతూ బుమ్రాకు రెస్ట్ ఇచ్చాము అని చెప్పడంతో ఈ స్టార్ పేసర్ లేకుండానే భారత జట్టు రెండో టెస్ట్ ఆడుతుంది. బుమ్రా రెండో టెస్టులో లేకపోవడంపై టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తన అసంతృప్తి వ్యక్తం చేసాడు. రెండో టెస్టుకు బుమ్రాను తీసుకోవాల్సిందిగా చెప్పుకొచ్చాడు. “వరల్డ్ బెస్ట్ టెస్ట్ బౌలర్ కు వారం రోజులు రెస్ట్ ఇచ్చి రెండో టెస్ట్ ఆడకుండా చేశారు. బుమ్రా జట్టులో లేకపోవడం నమ్మడానికి చాలా కష్టంగా ఉంది. టీమిండియా చేసిన ఈ పని నన్ను నిరాశకు గురి చేసింది”. అని శాస్త్రి అన్నాడు. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బుమ్రా ఆడాడు. ఈ మ్యాచులో ఈ పేసర్ చెలరేగి తొలి ఇన్నింగ్స్ లో ఐదు పడగొట్టిన టీమిండియాకు ఓటమి తప్పలేదు. రెండో టెస్టులో టీమిండియా ఖచ్చితంగా గెలవాల్సిన టెస్టులో బుమ్రా ఆడతాడని ప్రచారం జరిగినా అతనికి రెస్ట్ ఇవ్వడం జరిగింది. ఐదు మ్యాచుల సిరీసులో తొలి టెస్ట్ ఆడిన బుమ్రా.. మిలిగిన నాలుగింట్లో ఏవైనా రెండు టెస్టుల మాత్రమే ఆడనున్నాడు. 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా మూడో టెస్ట్ ఐకానిక్ లార్డ్స్ లో జరగనుంది. ఈ మ్యాచ్ లో బుమ్రా ఆడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి రోజు లంచ్ సమయానికి టీమిండియా 25 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. క్రీజ్ లో జైశ్వాల్ (62), కెప్టెన్ శుభమాన్ గిల్(1) ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో వోక్స్, కార్స్ తలో వికెట్ తీసుకున్నారు. జైశ్వాల్ హాఫ్ సెంచరీతో రాణించగా.. కరుణ్ నాయర్ 31 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. రాహుల్ కేవలం 2 పరుగులే చేసి నిరాశపరిచాడు.



ఇనాయా సుల్తానా ప్రకాశవంతమైన పసుపు చీరలో కొత్త చిత్రాన్ని షేర్ చేసింది

# కొత్త పెళ్లి కొడుకు ఇబ్బంది పడకుండా ఇంటిపక్కనే!

ఇటీవలే అక్కినేని అఖిల్ ధాంపత్య జీవితంలో కి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ముంబైకి చెందిన జైనబ్ రవ్జీని వివాహం చేసుకుని ఓ ఇంటి వాడయ్యాడు. వివాహం ఎంతో నిరాడంబరంగా జరిగింది. అక్కి నేని కుటుంబం తమ ఇంట్లోనే వివాహం జరిపించింది. అటుపై అఖిల్-జైనబ్ దంపతులు కొన్ని రోజుల పాటు హనీమూన్ కి వెళ్లి తిరిగొ చ్చారు. అనంతరం అఖిల్ పెద్దగా గ్యాప్ తీసుకోకుండాని సినిమా షూటింగ్ షురూ చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అఖిల్ హీరోగా లెనిన్ చిత్రం తె రకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ షూటింగ్ కూడా అన్నపూర్ణ స్టుడియో లోనే జరగడం విశేషం. అఖిల్ విదేశాల నుంచి తిరిగొచ్చిన తర్వాత పెద్దగా మరోచోటకి ప్రయాణం చేయకుండానే సొంత స్టుడియోలోనే షూటింగ్ జరగడంతో హాజరవుతున్నాడు. ఇప్పటికే షూటింగ్ కొంత భాగం పూర్తయిన సంగతి తెలిసిందే. ఇంతలోనే పెళ్లికి ముహూర్తం పెట్టడంతో కొన్ని రోజులుగా ఆ పనుల్లోనే పడిపోయాడు.దీంతో - లెనిన్ - షూటింగ్ అకిల్ ఏకుండా జరుగుతుంది.ఈ సమయంలో అఖిల్ లేని సన్నివేశాలు చిత్రీక రించారు. తాజా షెడ్యూల్ లో అఖిల్ పాల్గొనడంతో షూటింగ్ వేగం పుంజుకుంది. వీలైనంత త్వరగా ఈ షెడ్యూల్ పూర్తి చేయాలని చూస్తున్నారు. అటుపై విదేశాల్లో కొంత పార్ట్ షూట్ చేయాల్సి ఉందిట. దానికి సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.

ఈ సినిమా అనంతరం అఖిల్ మరో భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఓ స్టార్ డైరెక్టర్ నే రంగంలోకి దించుతున్నట్లు అక్కినేని కాంపౌండ్ వర్గాల నుంచి లీకైంది. పెళ్లైన నేపథ్యంలో ఆ సెంటిమెంట్ కూడా కలిసొస్తుందని అకిల్ కాన్ఫిడెంట్ గా ముందుకెళ్తున్నట్లు కనిపిస్తుంది.



ప్రియాంక జవాల్కర్ వీకెండ్ మూడ్ క్యాజువల్ క్లిక్‌లతో నిండిపోయింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com